

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

పింఛను అర్హతలపై సబ్‌కమిటీ
అర్హులందరికీ అందించాలన్నదే
## ప్రభుత్వ లక్ష్యం

ఎంఎస్ఎంఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



6

# ప్రక్షాళన మొదలైంది!



- తిరుమలను అపవిత్రం చేసినవాళ్లను వదిలేది లేదు
- తప్పుచేసిన వాళ్లకు శిక్షలు తప్పవు: సీఎం చంద్రబాబు

2 లో

## అన్న క్యాంటీన్లు గొప్ప స్ఫూర్తి



- ఈ పవిత్రతను దాతలు ముందుకు తీసుకెళ్లాలి
- మొత్తం 203 క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం
- శుభ్రమైన, పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం..
- వరద బాధితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించా
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- సచివాలయంలో అన్న క్యాంటీన్ ప్రారంభం

3 లో

## శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యి ముమ్మాటికీ నిజం

- మా దగ్గర ఆధారాలున్నాయి
- బాధ్యులైన ఎవరినీ వదలం
- అహంకారంతో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి
- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ



4

### శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగింది నిజం

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి

- వివరాలు 2 లో..

### శ్రీవారి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు వాస్తవం

- నీలాయపాలెం

- వివరాలు 11 లో..

## మూడేళ్లలో ఇంటింటికీ కుళాయిలు

- నిరంతరాయంగా సురక్షిత నీరు సరఫరా లక్ష్యం
- 'జల్ జీవన్'ను వైసీపీ నిర్వీర్యం చేసింది...
- మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది
- గ్రామీణ నీటి సరఫరా సమీక్షలో సీఎం చంద్రబాబు



3 లో

### పొలిటికల్ పెన్‌కౌంటర్



తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసింది కాక, దాన్ని కప్పిపుచ్చేందుకు దేవుడిపైనే ప్రమాణం చేస్తానంటూ టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలపై భక్తజనం భగభగ మండుతున్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీశామన్న పశ్చాత్తాపం వైసీపీకి లేకపోవడం క్షమించరాని నేరం.

### రౌండ్ ద క్లాక్.. ఇసుక!

- ఇరవైనాలుగ్గంటలూ బుకింగ్‌కు అవకాశం
- వాగులు, వంకల్లోని ఇసుక స్థానికుల అవసరాలకే..
- అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు
- ఉచిత ఇసుక కొత్త పోర్టల్ ఆవిష్కరించిన సీఎం

- వివరాలు 2 లో..

### యువగళం హామీల అమలు దిశగా...

- మంత్రి లోకేష్ కార్యాచరణ
- నేడు బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ యూనిట్ ప్రారంభం
- ఉమ్మడి చిత్తూరులో యువగళం తొలి మైలురాయి హామీకి కార్యరూపం
- ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి తీరుతామని యువనేత స్పష్టీకరణ



- వివరాలు 6 లో..

### చర్చి స్థలం కబ్జాకు యత్నం.. కాపాడండి

- అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడికి వైద్య సాయం అందించండి
- గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించాలి
- 33వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు ప్రజల నుంచి విన్నపాలు
- అండగా ఉండి ఆదుకుంటామని మంత్రి భరోసా

5



ఎంతపాపమెంతపాపం
వెంకన్నకె శఠగోపం!
నేరగాళ్ల పాలనలో
జరిగిపోయే మహాఘోరం!?

ఫ్యానుగాళ్ల స్వార్థానికి
మలినమయ్యె ప్రసాదం..!
భక్తికోటి మనసులను
బాధించిన.. ఉదంతం!!

యథా జగను తథా గుంపు
అనుక్షణమూ అబద్ధాలు?
తప్పుదాచి.. దేవుడిపై
చేస్తారట ప్రమాణాలు!!

ఏపీనే చెరబట్టెను
వైసీపీ.. వైరస్సు!
వుడమికైన భారమేగ...
ఫ్యానుపార్టి విలన్స్?

-మహాదేవ

### నిందితులు ఎంతటివారైనా చట్టపరంగా శిక్షిస్తాం



ముంబై నటి జెత్వానీకి హోంమంత్రి అనిత భరోసా

- వివరాలు 14 లో..

### రాష్ట్రంలో ఏడు జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.6585 కోట్లు



మంజూరుకు కేంద్రం ఆమోదం: మంత్రి బీసీ జనార్ధనరెడ్డి

- వివరాలు 16 లో..

### నెల్లూరులో వైసీపీ ఖాళీ

- టీడీపీలో చేరిన 15 మంది కార్పొరేటర్లు, నుడా మాజీ చైర్మన్
- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్

6 లో

### గ్రీవెన్స్‌లో మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి

- చిన్నారి వైద్యానికి రూ.20 వేల ఆర్థికసాయం
- మెరుగైన చికిత్స కోసం అధికారులకు ఆదేశాలు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీల స్వీకరణ
- పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, అశోక్‌బాబు
- సమస్యలు చెప్పుకునేందుకు తరలివచ్చిన ప్రజలు

12



వందల కోట్ల ప్రజాధనాన్ని సాక్షికి దోచిపెట్టిన జగన్ రెడ్డి
- మంత్రి డోలా

15

మెడికల్ కాలేజీలపై అశుద్ధ మీడియా దుష్ప్రచారం
- కొలికపూడి

13

# రౌండ్ ద క్లాక్.. ఇసుక!

- ఇరవైనాలుగ్గంటలూ బుకింగ్‌కు అవకాశం
- వాగులు, వంకల్లోని ఇసుక స్థానికుల అవసరాలకే..
- అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు
- ఉచిత ఇసుక కొత్త పోర్టల్ ఆవిష్కరించిన సీఎం





అమరావతి (చైతన్యరథం): ఇరవైనాలుగు గంటలూ ఇసుక బుకింగ్‌కు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. ఎవ్వరైనా.. ఎక్కడినుండైనా.. ఏ సమయంలోనైనా ఇసుక బుకింగ్ చేసుకోగలిగేలా పోర్టల్ విధానాన్ని నవీకరించాలని సూచించారు. గురువారం సచివాలయంలో ఉచిత ఇసుక పంపణీకి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ విధానం నూతన పోర్టల్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ ఇసుక బుకింగ్ విషయంలో ఎటువంటి సమయ నిబంధనలు అవసరం లేదన్నారు. పోర్టల్ ఆవిష్కరణ నేపథ్యంలో ఇసుక బుకింగ్‌కు సంబంధించి తదుపరి రోజుకు అందుబాటులోవున్న ఇసుక మాత్రమే బుక్ అవుతుందని అధికారులు వివరించగా, ప్రజల సౌకర్యార్థం దానిని వారంరోజుల నిడివికి పొడిగించాలని ఆదేశించారు. ఫలితంగా రానున్న వారం రోజుల్లో అందుబాటులో వున్న ఇసుకను ఎవరైనా బుక్ చేసుకునే వెసులుబాటు లభించినట్టయ్యింది. ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక హామీకి కట్టుబడి ఉందని, ఆక్రమంలోనే ప్రతి ఒక్కరూ ఇసుకను పొందగలిగేలా పారదర్శకతకు పెద్దపీట వేయాలని సూచించారు. మరోవైపు చిన్నవాగులు, వంకలలో ఉండే ఇసుక విషయంలో సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదన్నారు. వారు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఎటువంటి రుసుము చెల్లించకుండా ఇసుక తీసుకువెళ్లగలిగేలా నిబంధలను రూపొందించాలన్నారు. అక్రమ రవాణా మైనింగ్‌కు అవకాశంలేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ వ్యవస్థను పటిష్టపర్చాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అబ్కారీ, గనుల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇసుక సరఫరాకు సంబంధించి మూడోపార్టీ తనిఖీకి పెద్దపీట వేస్తున్నామని, ప్రతి అంశాన్నీ మూడో పార్టీ ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తూనే ఉంటుందన్నారు. నూతన ఇసుక పోర్టల్ వల్ల వివిధ దశలలో అనుక్షణం నిఘా ఉంటుందని, అధికారులు మొదలు రవాణాదారుల వరకు ఏఒక్కరూ తప్పు చేయలేని విధంగా దీనిని రూపొందించామన్నారు. అయా జిల్లాలకు సంబంధించి కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీలు స్థానిక వ్యవస్థలను నియంత్రిస్తాయని తెలిపారు. పోర్టల్‌లో జిల్లాలవారీగా సరఫరా పాయింట్లు, రవాణచార్జీలు, ఆ రోజుకు అందుబాటులోవున్న ఇసుకవంటి వివరాలను చూపుతుందన్నారు. లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రించటానికి పోర్టల్ మార్గం చూపుతుందన్నారు. రవాణా కోసం లారీలను ఎంపానల్ చేస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కునే ఇబ్బందులను టోల్‌ఫ్రీ నెంబర్ 1800-599-4599, ఈ మెయిల్ ఐడి: dmgapsandcomplaints@yahoo.com ద్వారా కానీ ఫిర్యాదు చేయవచ్చని, ప్రతి ఫిర్యాదుపైనా తప్పని సరిగా చర్య తీసుకుని, సంబంధిత వ్యక్తులకు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని సీఎంకు వివరించారు. ఉచిత ఇసుక ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావలన్న సీఎం మార్గనిర్దేశం మేరకు వ్యవహరిస్తున్నమన్నారు.

గనులు, భూగర్భశాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఇసుక రవాణా లారీలకు జీపీఎస్ అనుసంధానం చేయటంవల్ల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయగలుగుతామన్నారు. ఫీడ్‌బ్యాక్ మెకానిజంకు పెద్దపీట వేసామని, ఐవిఆర్‌ఎస్ కాల్స్ ద్వారా ఎప్పటికప్పుడు వినియోగదారుల నుండి స్పందన తీసుకుంటామన్నారు. రాష్ట్రమంతా ఒకేరీతిన రవాణా చార్జీలుండేలా చర్యలు తీసుకున్నామని, లారీల యజమానులు నిర్దేశిత మొత్తంకంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తీసుకునేలా నిబంధనలను రూపొందించామని వివరించారు. అన్నిరకాల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసామని, పటిష్టంగా చెక్ పోస్టులను నిర్వహిస్తామని తెలిపారు. ఇసుక కొరత లేకుండా స్టాక్‌యార్డ్‌లలో లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. గనుల శాఖ సంచాలకులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇసుక ఎగుమతి కేంద్రాలలో సీసీ టీవీ నిఘా ఉంచుతున్నామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాస్థాయి కమిటీలకు తగిన బాధ్యతలు, అధికారాలు అప్పగించామని పేర్కొన్నారు. పోర్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎంఓ అధికారులు, గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రక్షాళన మొదలైంది!

- తిరుమలను అపవిత్రం చేసినవాళ్లను వదిలేది లేదు
- తప్పుచేసిన వాళ్లకు శిక్షలు తప్పవు: సీఎం చంద్రబాబు

విజయవాడ (చైతన్య రథం): తిరుమలలో గత ప్రభుత్వం భక్తులకు నాసిరకం భోజనంపెట్టి తిరుమల తిరుపతి పవిత్రతను, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ప్రక్షాళన మొదలైందని, చాలావరకు ఫలితాలు వచ్చాయన్నారు. అపవిత్రం చేసిన వాళ్ల ఆధారాలు లభ్యమైన వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాల్సిందేనని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తిరుమల ప్రసాదం తయారీలో నాసిరకం ముడి సరుకులు,



అపవిత్ర పదార్థాలు వాడినట్టు ల్యాబ్ రిపోర్టులు స్పష్టం చేస్తున్నాయని, ఇందుకు కారకులెవరో కనిపెట్టి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వెంకటేశ్వరస్వామి హిందువులకు కలియుగ దైవం. ఇలా చేస్తారని ఎవరూ ఊహించలేదు. ఎవరైనా శ్రీవారికి అపచారం తలపెడితే.. వచ్చే జన్మలో కాదు, ఈ జన్మలోనే శిక్షిస్తాడని భక్తుల విశ్వాసం. హిందువులు జీవితంలో ఒక్కసారైనా వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని, కోరికలు చెప్పుకోవాలని అనుకుంటారు. అలాంటి పవిత్రమైన ప్రదేశాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించిన దుర్మార్గులను ఏంచేయాలో అర్థం కావడంలేదు. కక్కుర్తికి కూడా హద్దులు ఉంటాయి. కానీ హద్దులు దాటి ప్రవర్తించి ఏదైనా చేస్తామనే పరిస్థితికి వచ్చారు. ఇంటి వద్దే తిరుమల సెట్ వేసి పైశాచిక ఆనందం పొందారు. భక్తుల మనోభావాలు దెబ్బతిని చాలా మంది బాధపడ్డారు. నా జీవితంలో ఇంత గొప్ప విజయం ఎప్పుడూ రాలేదు. దానికి కారణం ఇలాంటి విషయాలన్నీ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాయి' అన్నారు. ఎన్టీఆర్ తిరుమలలో అన్నదానం ప్రవేశపెట్టి పవిత్ర కార్యంగా చూస్తే.. గత ప్రభుత్వం ఆ మహత్కార్యం స్థాయిని దిగజార్చి.. నాసిరకం అన్నదానం చేయడంపై గతంలోనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. మొత్తం తిరుమల వ్యవస్థను చక్కదిద్ది.. పవిత్రతను కాపాడించే కార్యాచరణను ఎన్డీయే సర్కారు మొదలుపెట్టిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగింది నిజం

- కమీషన్ల కోసం వైసీపీ నేతల కక్కుర్తి పనులు
- హిందువుల మనోభావాలను దెబ్బతీశారు
- వారిపై ఖచ్చితంగా విచారణ ఉంటుంది
- తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రక్షాళన చేయాలి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి



అమరావతి(చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అక్రమంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తప్పెలా అవుతాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో వైసీపీచేసిన అక్రమం గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం చేసింది అతిపెద్ద తప్పు.. వైసీపీ నాయకులు వెంకటేశ్వర స్వామిని అన్నివిధాలుగా భ్రష్టు పట్టించారు. తిరుపతి లడ్డూలు తింటున్నప్పుడు చెడు వాసన వస్తోందని అనేకసార్లు మనకు ఫిర్యాదులు వచ్చాయి. లడ్డు నాణ్యత లేదని, చర్యలు తీసుకోవాలని చాలామంది టీటీడీ ఈవో, ముఖ్యమంత్రికి ఫిర్యాదులు చేశారు. ఫోన్ ఇన్ ఈవో కార్యక్రమంలో చాలామంది భక్తులు తిరుపతి లడ్డూలో నాణ్యత లేదని ఫిర్యాదు చేశారు. తిరుపతి ప్రసాదాలు ఎందుకు బాగలేవో తేల్చాలని కూటమి ప్రభుత్వం రాగానే ఒక కమిటీని వేశాం. భోజనాలు కూడా ఎందుకు సరిగా లేవో తేల్చాలని కోరాం.

### టీటీడీలో నాసిరకం నెయ్యి వినియోగం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు స్వామివారి ప్రసాదం ఏ విధంగా ఉంది? ఇప్పుడు ఏ విధంగా ఉందో భక్తులను అడిగితే చెబుతారు. వైసీపీ హయాంలో నెయ్యి, జీడిపప్పు, బాదంపప్పు,తదితర పదార్థాలు నాసిరకం వాటిని ఉపయోగించడం వల్ల లడ్డూలలో నాణ్యత పడిపోయిందన్న విషయం ప్రపంచం మొత్తానికి తెలుసు. భక్తులు ఎన్నోసార్లు ఈ అంశంపై నిలదీశారు.కర్ణాటకకు చెందిన నందిని కోపరేటివ్ డెయిరీ రాయితీపై స్వామి వారి మీద భక్తితో తక్కువ రేటుకు సరఫరా చేస్తున్నా కమీషన్లు రావనే ఉద్దేశంతో ఆ సంస్థను పక్కన పెట్టి కక్కుర్తితో ఇతర సంస్థలతో ఒప్పందం చేసుకున్నారు. కిలో ఆవు నెయ్యి రూ.400 నుంచి రూ.1000 వరకు ఉంటుంది. కానీ రూ.320కే సరఫరా చేస్తామంటూ కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయి. వాటి గురించి ఎటువంటి విచారణ జరపకుండా ఆ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ సంస్థలు నాసిరకపు నెయ్యిని రూ.320కే సరఫరా చేశాయనేది వాస్తవం. లడ్డూలు తయారుచేసేందుకు రోజుకు టీటీడీకి 15వేల కిలోల నెయ్యి అవసరం. దీని విలువ రూ.200 కోట్లు ఉంటుంది. నాసిరకం నేతిని నిర్ధారించిన ల్యాబ్ నేతి నాణ్యతను పరిశీలించేందుకు ఈ ఏడాది జులై 8న ల్యాబ్‌కు పంపించగా పరిశీలించి 16వ తేదీన నివేదిక ఇచ్చారు. ల్యాబ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యతను పరిశీలిస్తుంది. 17025 గుర్తింపు పొందింది. డెయిరీ ఉత్పత్తులను పరిశీలించడంలో అనుభవం ఉంది.ప్రభుత్వంతో పాటు అనేక సంస్థలు ఈ సంస్థ సేవలను ఉపయోగించుకుంటున్నాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు కలిగిన సంస్థ. ఈ సంస్థ నివేదికలను ఆధారంగా చేసుకుని అనేక ప్రభుత్వరంగ సంస్థలు పనిచేస్తున్నాయి.

### చేప నూనె, పందికొవ్వు, బీఫ్ టాలో

టీటీడీ పంపించిన నేతిని పరిశీలిస్తే సోయాబీన్, పొద్దుతిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తిగింజలతో పాటు చేప నూనె కూడా ఇందులో వాడినట్లు స్పష్టమైంది. వీటితో పాటు బీఫ్ టాలో, పామాయిల్, పంది కొవ్వు కూడా వాడారు. ఇంతకన్నా దారుణం ఏమైనా ఉందా? ఇందులో S-value ఉండాల్సిన దానికన్నా తక్కువ ఉంది. 95.68 నుంచి 104.32కు ఉండాల్సిన S-value 20.32కే ఉండడానికి కారణం జంతువుల కొవ్వు కలవడమేనని ల్యాబ్ కూడా నిర్ధారించింది. సప్లయ్‌దారులు సరఫరా చేసే నెయ్యినాణ్యతను కూడా పరిశీలించకుండా గత ప్రభుత్వం ఇష్టానుసారంగా లడ్డూల వినియోగానికి ఉపయోగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సరఫరా అవుతున్న నెయ్యి నాణ్యతను పరిశీలించడానికి ల్యాబ్‌కు పంపగా వచ్చిన నివేదికలో వివిధ రకాల నూనెలు.. కూరగాయల నుంచితీసిన నూనె కూడా అందులో ఉన్నట్లు నిర్ధారించడం జరిగింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సప్లయ్ చేసిన నేతిని ల్యాబ్‌కు పంపితే అందులో వెజిటబుల్ ఆయిల్ ఉన్నట్లు నిర్ధారించారు. వెంటనే టీటీడీ ఆ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది. నాణ్యతను పెంచేందుకు ఫీ ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేసి ఒక నివేదికను కూడా సిద్ధం చేయడం జరిగింది. ఈ ఎక్స్‌పర్ట్ కమిటీలో... ఎన్‌డీఆర్ ఐ, బెంగుళూరు మాజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డెయిరీ ఎక్స్‌పర్ట్ డి.సురేంద్రనాథ్, హైదరాబాద్‌కు చెందిన డెయిరీ ఎక్స్‌పర్ట్ విజయభాస్కర్‌రెడ్డి, ఐఐఎం బెంగుళూరుకు చెందిన ప్రొఫెసర్ బి.మాధవన్, తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ స్వర్ణలతలు ఉన్నారు.హిందువుల మనోభావాలు ఒకటే కాక యావత్ ప్రపంచంలో ఆ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని నమ్ముకున్న వారిని చెప్పుతో కొట్టినట్లైంది. వెంటనే దీనిపై సీరియస్ ఎంక్వైరీ ఉంటుంది. ఇది మామూలు తప్పు కాదు. టోటల్‌గా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రక్షాళన చేయాలని కోరారు.

# మూడేళ్లలో ఇంటింటికీ కుళాయిలు



- నిరంతరాయంగా సురక్షిత నీరు సరఫరా లక్ష్యం
- 'జల్ జీవన్'ను వైసీపీ నిర్వీర్యం చేసింది...
- మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది
- గ్రామీణ నీటి సరఫరా సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలి. ఇందుకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంబంధిత అధికారులకు సూచించారు. నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా, జల్‌జీవన్ మిషన్ పథకాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉంది. ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 2019-24మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికిపైగా ట్యాప్ కనెక్షన్లు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.... 'ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతోపాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రమిచ్చిన రూ.27,248కోట్లలో వైసీపీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్‌జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళతోపాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకున్నాయి. కానీ వైసీపీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులుపడాలి. 2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమైవున్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సురక్షిత తాగునీటిని ప్రతి ఇంటికీ నిరంతరం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి. సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అయ్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం, వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలి. మిగతా 28లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి డీపీఆర్ సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నతస్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యం చేయండి. సురక్షిత నీటితోపాటు వేగంగా సరఫరా అయ్యేలా, లీకేజీలను పర్యవేక్షించడానికి 'స్కాడా'వంటి తాజా సాంకేతికత ఉపయోగించాలి. పురోగతిలేని పనుల టెండర్లు రద్దు చేయాలి. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలే జల్‌జీవన్ మిషన్ అలస్యానికి కారణం. ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్‌జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలుచేసివుంటే ఈ పాటికే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించిన కాలానికి మెయింటెనెన్స్ చేయడంతో పాటు ఎలాంటి క్వాలిటీ మెటీరియల్ వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగుల పెట్టాలి." అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అధికారులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లు గొప్ప స్ఫూర్తి

- ఈ పవిత్రతను దాతలు ముందుకు తీసుకెళ్లాలి
- మొత్తం 203 క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం
- శుభ్రమైన, పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం..
- వరద బాధితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించా
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- సచివాలయంలో అన్న క్యాంటీన్ ప్రారంభం



అమరావతి (చైతన్యరథం): పేదల ఆకలి తీర్చాలన్న పవిత్ర లక్ష్యంతో చేపట్టిన అన్న క్యాంటీన్లను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పవిత్ర అన్నదాన బృహత్కార్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని దాతలు ముందుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్‌ను ప్రారంభించి.. ప్రజలకు స్వయంగా ఫలహారం వడ్డించారు. అన్న క్యాంటీన్‌కు వచ్చిన కొంతమంది మహిళలు, ఆటో డ్రైవర్‌తో సీఎం కొద్దిసేపు ముచ్చటించారు. అన్న కాంటీన్ ద్వారా అందిస్తున్న ఆహార వంటకాలు ఏ విధంగా ఉన్నాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రూ.5కే బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం పట్ల అక్కడివారంతా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. గత 5ఏళ్ళకాలంలో అన్న క్యాంటీన్లులేక భోజనం కోసం అనేక ఇబ్బందులు పడ్డామని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రభుత్వం వచ్చిన 100రోజుల్లోనే 175 అన్నక్యాంటీన్లు ప్రారంభించాం. గతంలోవున్న 203 క్యాంటీన్లను పూర్తిగా పునరుద్ధరిస్తాం. అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఉండేలా.. పట్టణాల్లో అయితే మరిన్ని అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తేనున్నాం. పూటకు కేవలం రూ.5కే చొప్పున మూడు పూటలా రూ.15కే రుచికరమైన,పౌష్టికాహారాన్ని పరిశుభ్ర వాతావరణంలో అందిస్తున్నా. దేశంలో ఎక్కడా ఈవిధంగా లేదు. పేదవాడి ఆకలి దప్పులు తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే అన్నక్యాంటీన్లు గత ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసింది' అని చంద్రబాబు అన్నారు.

### వరద బాధితులకు మెరుగైన ప్యాకేజీ..

బుడమేరు వరద బాధితులకు గతంలో ఎన్నడూలేని విధంగా.. నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడని రీతిలో మానవతా దృక్పథంతో మెరుగైన ప్యాకేజీ అందించి అన్నివిధాలా ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం బుడమేరును పూర్తిగా నిర్లక్ష్యం చేసిన కారణంగానే వరద పరిస్థితి ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. 10 రోజులపాటు అధికార యంత్రాంగమంతా బాధితులకు అండగావుండి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించామన్నారు. ఇళ్ళచుట్టూ నీరు చేరిన గ్రౌండ్‌ఫ్లోర్ కుటుంబాలకు రూ.25 వేలు, మొదటి ఫ్లోర్‌కి రూ.15 వేలు, ఆపై ఫ్లోర్‌లకు రూ.10వేల వంతున పరిహారం ఇవ్వడంతోపాటు, వరద బాధితులందరికీ 25 కిలోల బియ్యంతో కూడిన 6రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లు అందించి ఆదుకున్నామన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని తానిచ్చిన పిలుపునకు స్పందించి గతంలో ఎన్నడూ లేని విధంగా దాతలు పెద్దఎత్తున సీఎం సహాయ నిధికి విరాళాలు అందించడంపట్ల రాష్ట్ర ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటి వరకూ సీఎం సహాయ నిధికి రూ.350 కోట్ల వరకూ విరాళాలు అందాయన్నారు.

### బుడమేరు ఆధునీకరణను నిర్లక్ష్యం చేశారు

మునుపటి తెదేపా ప్రభుత్వంలో బుడమేరు ఆధునీకరణలో భాగంగా ఐదు పనులకు రూ.150 కోట్లు మంజూరు చేస్తే.. గత జగన్ ప్రభుత్వం పనులను రద్దుచేయడంతో పాటు పలు ఆక్రమణలకు పాల్పడంతో బుడమేరు వరదను ఎదుర్కోవాల్సి వచ్చిందని సీఎం వివరించారు. మరోసారి విపత్తు చుట్టుముట్టకుండా.. బుడమేరు ఆధునీకరణకు పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ మంత్రి పి నారాయణ, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మి, సిడిఎంఏ హరినారాయణ, జెసి భార్గవ్ తేజ్, ఎమ్మెల్సీ పి అనురాధ, తాడికొండ ఎమ్మెల్యే టి శ్రావణ్‌కుమార్, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా.. ఆపన్నహస్తాలు

## మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత



అమరావతి(చైతన్యరథం): విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి గురువారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు.

ఏపీ స్టేట్ ప్రైవేట్ ఐటీఐ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.సుధాకర్ రూ.10 లక్షలు.

శ్రీసాయి వెంకటేశ్వర ఎడ్యుకేషన్ నిర్వాహకులు వి.సతీష్ రూ.10 లక్షలు.

జంగారెడ్డిగూడెంకు చెందిన విద్య వికాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రిన్సిపల్ పి.సతీష్, కరస్పాండెంట్ వి.శ్రీనివాసరావు రూ.5 లక్షలు.

సాయిరమ సివిల్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత గోవిందరావు రూ.5 లక్షలు.

ఎస్.పబ్లికేషన్స్ నిర్వాహకులు ఎమ్.శేషావలి రూ.3 లక్షలు.

గుంటూరుకు చెందిన కందే మహాలక్ష్మి, కందే రాకేష్ రూ.25వేలు.

గోపాలపురం నియోజకవర్గం చిన్నాయగూడెంకు చెందిన కందుల సతీష్ రూ.20వేలు.

ఆర్.శివ నాగిరెడ్డి రూ.10,116.

కాగా వరద బాధితులను ఆదుకునేందుకు విరాళాలు అందజేసిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.













# శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యి ముమ్మాటికీ నిజం



- మా దగ్గర ఆధారాలున్నాయి
- బాధ్యులైన ఎవరినీ వదలం
- అహంకారంతో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి
- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ

రేణిగుంట(చైతన్యరథం): శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో టీటీడీలో జరిగిన అవినీతిపై స్పష్టంగా చెప్పాం. అన్న ప్రసాదంలో నాణ్యత లేదు, తిరుమల లడ్డూ సైజుతో పాటు నాణ్యత కూడా తగ్గిపోయింది. నేను చంద్రగిరిలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఆ ఏడుకొండల వైపు చూసి జగన్‌కు చెప్పాను... ఆ ఏడుకొండల జోలికి వెళ్లొద్దు.. సర్వనాశనం అయిపోతారని చెప్పాను. కానీ వినలేదు. తిరుమలలో కనీవినీ ఎరుగని అవినీతి చేశారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారని మంత్రి లోకేష్ వివరించారు. శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడారనేందుకు మా దగ్గర ఆధారాలున్నాయి. నాణ్యత పరీక్షల కోసం నెయ్యిని ఎన్డీడీఎఫ్‌కు పంపించాం. జంతువుల కొవ్వుతో తయారైన నూనె ఉందని వారు నిర్ధారించారు. కల్తీ నెయ్యికి కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు.. నేను తిరుపతిలోనే ఉన్నా.. వైవీ వచ్చి కల్తీ నెయ్యి అంశంపై ప్రమాణం చేస్తారా అని లోకేష్ సవాల్ విసిరారు. నాటి వైసీపీ ప్రభుత్వం సామాన్య భక్తులను స్వామివారికి దూరం చేసిందని విమర్శించారు. ధరలను విపరీతంగా పెంచేసిందని ఆరోపించారు. ధరలు పెంచితే ఏమవుతుందని నాడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ అహంకార ధోరణితో మాట్లాడారని మండిపడ్డారు. పింక్ డైమండ్‌ను కూడా రాజకీయం చేశారని లోకేష్ విమర్శించారు.



## ఘన స్వాగతం

రేణిగుంట విమానాశ్రయంచేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు గురువారం రాత్రి ఘన స్వాగతం లభించింది. తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జీడి నెల్లూరు ఎమ్మెల్యే వీఎం.థామస్,అదనపు ఎస్పీ నాగభూషణం రావు, ఆర్డీఓ రవి శంకర్‌రెడ్డి, ఎస్‌డిసి ప్రోటోకాల్ చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్,తదితరులు స్వాగతం పలికినవారిలో ఉన్నారు. అనంతరం వరద బాధితుల కోసం విరాళంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.57,48,408 చెక్కును మంత్రి లోకేష్‌కు జిల్లా కలెక్టర్ అందజేశారు.



చైతన్యరథం

# చర్చి స్థలం కబ్జాకు యత్నం.. కాపాడండి



- అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడికి వైద్య సాయం అందించండి
- గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించాలి
- 33వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు ప్రజల నుంచి విన్నపాలు
- అండగా ఉండి ఆదుకుంటామని మంత్రి భరోసా

అమరావతి(చైతన్యరథం): ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 33వ రోజు "ప్రజాదర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి. మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో సతమవుతున్న ప్రజలు... ఉండవల్లిలోని నివాసం వద్ద గురువారం ఉదయం నుంచే బారులుతీరారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి తమసమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని స్వీకరించిన మంత్రి.. పరిష్కారానికి కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. మంగళగిరి నియోజక వర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్ని...

## వైద్యసాయం అందించి ఆదుకోండి

అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమారుడికి వైద్యసాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి రమణమ్మ విజ్ఞప్తి చేశారు. భర్త చనిపోయిన తాను కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు కుమారులను పోషించుకుంటున్నానని, తన చిన్న కుమారుడికి గుండెల్లో నీరు చేరి అస్వస్థతకు గురయ్యాదని కన్నీటి పర్యంతమయ్యారు. ఎలాంటి ఆధారం లేని తన కుమారుడికి వైద్యసాయం అందిం చాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

ఇంజనీరింగ్ చదివిన తనకుఉద్యోగంలేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని చినకాకానికి చెందిన ముదవర్తి మౌనిక కోరారు. పరిశీలించి తగిన ఉద్యోగ అవకాశం కల్పిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

మతిస్థిమితం లేని కారణంగా తమ కుమారుడు మూడు నెలలు తప్పిపోవడంతో అతడికిఇచ్చే దివ్యాంగ పెన్షన్ నిలిపివేశారని, తిరిగివచ్చిన కారణంగా పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరి సాయినగర్‌కు చెందిన గుండా అన్నపూర్ణమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీఇచ్చారు.

మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి 3.4 ఘాటు రోడ్ మలుపులకు రిటైనింగ్ వాల్ నిర్మించాలని వెనిగళ్ల ఉమాకాంతం విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్‌హామీ ఇచ్చారు.

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన సాలిక సాయమ్మ కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమ కుటుంబానికి శాశ్వత ఇల్లు మంజూరుతో పాటు రైతుకూలీ పెన్షన్ అందించి ఆదుకోవాలని యర్రబాలెంకు చెందిన వల్లల సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

నిడమర్రు గ్రామంలో ఉన్న తన రెండెకరాల భూమి కి సీఐడీ విచారణ పేరుతో గత మూడేళ్లుగా కౌలు నిలిపివేశారని, విచారించి కౌలు మంజూరుతో పాటు ఫ్లాట్స్ రిజిస్టర్‌చేసేలా చర్యలు తీసుకోవాలనిరెడ్డి పద్మా వతి కోరారు. పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేస్తా మని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్ని..

### చర్చి స్థలం కబ్జాకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం సద్దాంకాలనీ ఏల్ బేతల్ చర్చి స్థలం ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్న వారిపై తగిన చర్యలుతీసుకోవాలని పాస్టర్ పీటర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కేటాయించిన 15 సెంట్లలో చర్చి నిర్మించుకుని ప్రార్థనలు చేసుకుంటున్నా మని.. మోతే రమణ బాబు, బయలుపాటి రమణ,వారి అనుచరులు దౌర్జన్యం చేసి చర్చిలో వస్తువులను ధ్వంసం చేశారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. చర్చి స్థలాన్ని కాపాడటంతో పాటు ప్రాణరక్షణ కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఏలూరు జిల్లా చొప్పరామన్నగూడెం ప్రజలు.. మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గవరవరం గ్రామం నుంచి విడిపోయి ప్రత్యేక పంచాయతీగా ఏర్పడిన తమ గ్రామంలో కోర్టు వివాదం కారణంగా స్థానిక ఎన్నికలు జరగలేదని, స్పెషల్ ఆఫీసర్ పాలనలో నడుస్తున్న తమ గ్రామంలో కనీస అవసరాలైన తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధిలైట్లు, విద్య, వైద్యం విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆర్థిక సంఘం నిధులు కూడా అందడంలేదని, చొప్పరామన్నగూడెంను ప్రత్యేక పంచాయతీగా చేసి రెండు గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న విష్ణు సారథి సొసైటీ డ్రైవర్లకు గత ప్రభుత్వం పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించకుండా అన్యాయం చేసిందని, లడ్డూ, గుర్తింపుకార్డులు కూడా ఇవ్వకుండా కాలయా పన చేశారని సిబ్బంది.. మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తమను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాల ని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుం టామని మంత్రి హామీ ఇచ్చారు.

పాలేరు రిజర్వాయర్ కింద సేకరించిన తమ 7.18 ఎకరాల భూమికి ఇస్తామన్న నష్టపరిహారం ఇంతవరకు మంజూరుకాలేదని, పరిశీలించి నష్టపరిహారం అందిం చేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా తల కొండపాడుకు చెందిన రాయల ఆదిశేషయ్య విజ్ఞప్తి చేశారు. ఆర్డీవోకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి నష్టపరిహా రం అందేలా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా కవులూరుకు చెందిన చిన్న, సన్న కారు రైతులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. బుడ మేరు కాలువ మీద ఉన్న తొమ్మిద్ర వాగుకు 2వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉందని, వర్షాకాలంలో వాగునీరు పొంగి పొలాలపైకి ప్రవహించడం వల్ల పంట నష్టపోతున్నామని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వాగునీరు మళ్లింపునకు కాలువ నిర్మించి వరదను నివారించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

























# నెల్లూరులో వైసీపీ ఖాళీ



- టీడీపీలో చేరిన 15 మంది కార్పొరేటర్లు, నుడా మాజీ చైర్మన్
- మరో 50 మంది వైసీపీ నేతలు కూడా..
- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): నెల్లూరు నగరంలో వైసీపీ ఖాళీ అయింది. పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ నేతృత్వంలో 15 మంది కార్పొరేటర్లు, ఓ కో-ఆప్షన్ సభ్యుడితో పాటు నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, 50 మంది వరకు వైసీపీ నేతలు గురువారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు.

కార్పొరేటర్లు సంక్రాంతి అశ్విని (3వ డివిజన్), పి.ప్రత్యూష (4వ డివిజన్), ఓ.రవిచంద్ర (5వ డివిజన్), ఎమ్.మస్తానమ్మ (6వ డివిజన్), దామవరపు రాజశేఖర్ (9వ డివిజన్), కిన్నెర ప్రేమ్‌కుమార్ (10వ డివిజన్), గోతం అరుణ (11వ డివిజన్), కర్తం ప్రతాప్ రెడ్డి (14వ డివిజన్), జి.వెంకటేశ్వర్ రెడ్డి (15వ డివిజన్), వి.శ్రీకాంత్ రెడ్డి (16వ డివిజన్), పొట్లూరు రామకృష్ణ (47వ డివిజన్), షేక్ ఇంతియాజ్ (48వ డివిజన్), వి.రాజేశ్వరి (49వ డివిజన్), కాయల సాహిత్య (51వ డివిజన్), షేక్ సఫియా బేగం (54వ డివిజన్), కో-ఆప్షన్ మెంబర్ షేక్ జమీర్ టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ పార్టీలోకి ఆహ్వానించారు.



# యువగళం హామీల అమలు దిశగా...

- మంత్రి లోకేష్ కార్యాచరణ
- నేడు బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ యూనిట్ ప్రారంభం
- ఉమ్మడి చిత్తూరులో యువగళం తొలి మైలురాయి హామీకి కార్యరూపం
- ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి తీరుతామని యువనేత స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. యువగళం పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా 3-2-2023న చిత్తూరు జిల్లా బంగారు పాళ్యంలో కిడ్నీ డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తూ... ఆనాడు యువనేత లోకేష్ శిలాఫలకం ఆవిష్కరించారు. ఇచ్చిన మాట ప్రకారం బంగారు పాళ్యంలో రూ.3 కోట్ల వ్యయంతో దయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రస్తుతం రోజుకు 10మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ నిర్వహించే అవకాశం ఉంది. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి ఈ యూనిట్ సామర్థ్యాన్ని పెంచుతారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటై 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ఈయూనిట్‌ను శుక్రవారం ప్రారంభించనున్నారు. ఇదిలా ఉండగా యువగళం సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 100కి.మీ. కి ఒకటి చొప్పున 5 మైలురాళ్ళను లోకేష్ ఆవిష్కరించారు. మిగిలిన హామీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధంచేశారు. హామీలకు సంబంధించి ఆయా శాఖల మంత్రులు, అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతున్నారు. సాధ్యమైనంత త్వరగా యువగళం హామీల అమలుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి తీరుతామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## మంత్రి లోకేష్‌తో అదానీ పోర్ట్స్ ఎండీ కరన్ అదానీ భేటీ

- రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలపై వివరించిన మంత్రి



అమరావతి(చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను అదానీ పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కరన్ అదానీ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరద బాధితులకు సాయం అందించినందుకు కరన్ అదానీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను కరన్ అదానీ కు వివరించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవడానికి సిద్ధంగా ఉన్నామని లోకేష్‌తో అన్న కరన్ అదానీ స్పష్టం చేశారు.

# పింఛను అర్హతలపై సబ్‌కమిటీ

- అర్హులందరికీ అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- ఎంఎస్ఎంఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ సామాజిక భద్రతా పింఛనులు అందేలా చర్యలు తీసుకునేందుకు త్వరలో ఒక సబ్ కమిటీని వేయనున్నట్లు ఎంఎస్ఎంఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో సెర్ప్‌పై తొలి సమీక్షా సమావేశం జరిగిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ సామాజిక భద్రతా పింఛన్లు అందేలా చూడటం, సెర్ప్‌పరంగావున్న సమస్యలను పరిష్కరించి మరింత శక్తివంతంగా సెర్ప్ పనిచేసేలా దిశానిర్దేశాన్ని ముఖ్యమంత్రి చేశారన్నారు. సామాజిక భద్రతా పింఛన్లు అందకుండా ఇంకా ఎవరైనా అర్హులైన నిరుపేదలు రాష్ట్రంలోవుంటే వారిని కూడా పింఛన్ల పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించేందుకు త్వరలో ఒక సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 50 ఏళ్లకే పింఛను మంజూరు చేసే అంశంపైనా సమావేశంలో సమగ్రమైన చర్చజరిగిందని, రాష్ట్రంలో 50 నుండి 60 ఏళ్ల మధ్యనున్నవారు దాదాపు 15 లక్షలు ఉన్నట్లు ఒక అంచనాకు రావడం జరిగిందని, అయితే వారికి పింఛను అందజేసే విధానంపై త్వరలో జరుగబోయే సమావేశంలో మార్గదర్శకాలు ఖరారు చేసే అవకాశం ఉందన్నారు. వడ్డీలేని ఋణాలు, మహిళా శక్తి పథకాలపై కూడా తగు ఆదేశాలను ముఖ్యమంత్రి జారీచేసినట్లు తెలిపారు.

తమ ప్రభుత్వ హయాంలోనే 1995లో డ్వాక్రా సంఘాల వ్యవస్థను ప్రారంభించడం జరిగిందని, 2002లో వెలుగు శాఖను ఏర్పాటు చేయగా దాన్ని 2009లో సెర్ప్‌గా మార్చారన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి, సాధికారతకు సెర్ప్ వ్యవస్థను ఏర్పాటు చేశారని, అయితే గత ప్రభుత్వ హయాంలో ఈ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 లక్షల మంది డ్వాక్రా మహిళలున్నారని, వీరందరి జీవనోపాధికై ఋణాలు అందజేసేందుకు దాదాపు రూ.40వేల కోట్లు టర్నోవర్ అవుతున్నదన్నారు. అయితే వీరిలో కేవలం 54 లక్షల మందే జీవనోపాధి కార్యక్రమాల నిర్వహణకు ఋణాలు తీసుకోగా, మిగిలిన వారు తమ సొంత ఖర్చులకై రుణాలు తీసుకుంటున్నట్టు వివరించారు. అయితే వీరందరూ స్వయం ఉపాధి కార్యక్రమాల నిర్వహణపై శ్రద్ధ చూపేలా తగు చర్యలు తీసుకోనున్న ట్లు చెప్పారు. రుణ సౌకర్యాన్ని మరింత మెరుగుపర్చేలా, ఆదాయాన్ని అభివృద్ధిపర్చే కార్యక్రమాలు విస్తృతస్థాయిలో చేపట్టేలా, మరియు అక్రమాలకు, అవినీతికి ఆస్కారంలేని విధంగా డ్వాక్రా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకై ప్రణాళికాబద్ధంగా తగుచర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలంలో బోగస్ గ్రూపులను చూపిస్తూ దాదాపు రూ.7కోట్ల నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. అటువంటి అక్రమాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

దాదాపు రూ.80వేల కోట్లమేర రుణాలు ఎస్‌హెచ్‌జిల వద్ద ఉన్నాయని, అయితే అందులో కేవలం రూ.50 వేల కోట్లు మాత్రమే వినియోగం ఉండగా, మిగిలిన రూ.30వేల కోట్లు బ్యాంకుల్లో నిరుపయోగంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమస్యలను అధిగమించేందుకు స్వయం సహాయ బృందాలను చిన్న, మధ్య తరహా పరిశ్రమలస్థాయికి అభివృద్ధిపర్చే విధంగా దాదాపు పది జిల్లాల్లో స్పెషల్ పర్పస్ వెహికిల్స్‌ను ఏర్పాటుచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఎస్.హెచ్.జి.లను మైక్రో ఇండస్ట్రీల స్థాయికి అభివృద్ధిపర్చేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. గ్రామస్థాయిలో మహిళలు స్వయం ఉపాధి ద్వారా మహిళా సాధికారతను సాధించేలా పలు కాటేజ్ ఇండస్ట్రీలు ఏర్పాటు చేసేందుకు మండలస్థాయిలో దాదాపు ఒక ఎకరం వరకూ స్థలాన్ని అద్దె ప్రాతిపదికైె మంజూరు చేయాల్సినదిగా ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళలు తయారుచేస్తున్న 1000కి పైగా ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. గ్రామస్థాయిలోని నిరుద్యోగులకు వర్చ్యువల్‌గా ఉద్యోగావకాశలు కల్పించాలనే లక్ష్యంతో వర్చ్యువల్ వర్కింగ్ ప్లేస్‌లను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారన్నారు.

కొత్తగా ఏర్పడిన 13 జిల్లాలలో జిల్లా సమాఖ్యలకు మరియు 60 మండల సమాఖ్యలకు కొత్తగా భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. గ్రామీణ జీవనోపాధి మిషన్ కోసం రాష్ట్రవాటాగా రూ.42 కోట్ల రూపాయలు విడుదల చేసి తద్వారా రూ.512 కోట్లు అందుబాటులోకి తేనున్నట్టు చెప్పారు. అమరావతిలో డ్వాక్రా ఉత్పత్తుల ఎగ్జిబిషన్ కోసం 10 ఎకరాల భూమి ఇచ్చేందుకు సీఎం అంగీకారం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాలకు చెందిన స్త్రీనిధి బ్యాంకు నుంచి గత ప్రభుత్వం రూ.950 కోట్లను పీడీ ఖాతాలకు మళ్లించిందని, ఎన్నికలకు నెలరోజుల ముందు రూ.500 కోట్లు పీడీ ఖాతాలకు మార్చేసి స్త్రీనిధి బ్యాంకును అప్పుల్లో ముంచినట్లు మంత్రి శ్రీనివాస్ చెప్పారు. రూ.2100 కోట్ల అభయ హస్తం నిధుల్ని కూడా గత ప్రభుత్వం దారి మళ్లించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వరద బాధితుల కోసం దాతల విరాళాలు

## సీఎం చంద్రబాబుకు చెక్కులు అందజేత

అమరావతి(చైతన్యరథం): వరద బాధితుల కోసం పలువురు దాతలు విరాళాలు అందించారు. సీఎం చంద్రబాబు నాయుడుని గురువారం సచివాలయంలో కలిసి విరాళాలకు సంబంధించిన చెక్కులు అందించారు. చెక్కులు అందించిన వారిలో....

1. అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ రూ.25 కోట్లు
2. ఏపీ మినరల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ రూ.5 కోట్లు
3. బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే, నియోజకవర్గ నాయకులు, ప్రజలు రూ.2 కోట్ల 22 లక్షల 70 వేల 749
4. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ సెంటర్ రూ.1 కోటి 10 వేల 116
5. పశ్చిమ గోదావరి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రూ.1 కోటి
6. కె.ప్రతాప్ రెడ్డి, ఏపీ గ్రామీణ వికాస బ్యాంక్ రూ.60 లక్షలు
7. గౌరు చరితా రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే, నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు రూ.30 లక్షలు
8. వలవల బాబ్జి, తాడేపల్లిగూడెం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, నేతలు, కార్యకర్తలు రూ.30 లక్షలు.
9. కె.ఎస్.రామచంద్రారావు, ప్రెసిడెంట్, స్టేట్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి సర్కిల్ రూ.20 లక్షలు
10. పి.నారాయణ రాజు, అచ్యుతాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ రూ.10 లక్షల 78 వేలు
11. ఎస్.సీ.కిరణ్ కుమార్ రూ.10 లక్షలు
12. డాక్టర్ వై. భవన చంద్ రూ.10 లక్షలు
13. కానూరి నరసింహారావు రూ.7 లక్షల 50 వేలు
14. ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే రూ.7 లక్షలు
15. నెల్లూరు జిల్లా కమ్మజన సంక్షేమ సమితి రూ.5 లక్షలు
16. డాక్టర్ నెల్లూరి రమేష్ రూ.5 లక్షలు
17. దుర్గా సారధి రూ.5 లక్షలు
18. దొడ్లా చిన్నబాలాజీ రూ.5 లక్షలు
19. నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్స్ రూ.5 లక్షలు
20. ఏవీఆర్ గోడౌన్స్, తెనాలి రూ.3 లక్షలు
21. కామినేని రామకృష్ణ రూ.3 లక్షలు
22. పి.సుజాత రూ.3 లక్షలు
23. ఎస్.తేజ్ భవానీ రూ.3 లక్షలు
24. డీపీ.లక్ష్మీ కనక 3 లక్షలు
25. డి.బాలయ్య రూ.3 లక్షలు
26. డి.ఝాన్సీలక్ష్మీ రూ.3 లక్షలు
27. కామినేని దుర్గారాణి రూ.3 లక్షలు
28. ఎం.టి.చిన వెంకట నాయుడు రూ.2 లక్షల 52 వేలు
29. ఆర్ఆర్ గోడౌన్స్, పాలకొల్లు రూ.2 లక్షల 50 వేలు
30. కె.వి.రత్నాకర్ రావు రూ.2 లక్షల 25 వేలు
31. నూనె వీరాంజనేయులు రూ.2 లక్షలు
32. తోట లక్ష్మీ కోటేశ్వరరావు రూ.2 లక్షలు
33. శ్రీబాలాజి రెసిడెన్సీ రూ.2 లక్షలు
34. తిపురనేని నాగమణి అండ్ బ్రదర్స్ రూ.2 లక్షలు
35. టీటీపీ అండ్ సన్స్ రూ.1 లక్ష 50 వేలు
36. శ్రీసాయి సూర్య ట్రేడర్స్ రూ.1 లక్షా 50 వేలు
37. కిలపర్తి వెంకట్ రూ.1 లక్షా 50 వేలు
38. రాజేశ్వరి వేర్హౌసింగ్ సొల్యూషన్స్ రూ.1 లక్షా 50 వేలు
39. కెఆర్కే మూర్తి రాజు రూ.1 లక్షా 50 వేలు
40. గరికపాటి రత్నకుమారి రూ.1 లక్షా 25 వేలు
41. పల్లె ప్రభాకర్ రెడ్డి రూ.1 లక్షా 23 వేలు
42. కె.శేషారావు రూ. లక్ష
43. జేపీ అసోసియేట్స్ రూ. లక్ష
44. కృష్ణా ఇంజనీరింగ్ వర్క్స్ రూ.1 లక్ష
45. శ్రీలక్ష్మీ రూ. లక్ష
46. పి.భాస్కర్ రావు రూ. లక్ష
47. సాయి బాలాజీ గోడౌన్స్, పాలకొల్లు రూ. లక్ష
48. ఎమ్.వెంకటకృష్ణారావు రూ. లక్ష
49. గుజ్జు అరుణ రూ. లక్ష
50. డీకెవీపీఎస్ సత్యనారాయణరాజు రూ. లక్ష
51. డి.రామశాస్త్రి రూ. లక్ష
52. ఎమ్.సాంబశివరావు రూ. లక్ష
53. కె.అన్నపూర్ణ రూ. లక్ష
54. ఎంఎస్ రామచంద్రారావు, ఏపీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ రూ. లక్ష
55. మణిహంస స్టోరేజ్ యార్డ్స్, పాలకొల్లు రూ. లక్ష
56. కె.సుధాకర్ రెడ్డి రూ. లక్ష
57. జి.జయసూర్య రూ.65 వేల 800
58. బి.చినపెద్దయ్య రూ.50 వేలు
59. సుబ్బారాయుడు రూ.50 వేలు
60. యరమల విమల రూ.50 వేలు
61. బి.నాగరాజు రూ.50 వేలు
62. న్యూ చైతన్య ట్రాన్స్‌పోర్ట్ రూ.50 వేలు
63. ఎస్ఎల్వీఆర్ మోటార్స్ రూ.50 వేలు
64. ఎల్.శాంతారావు గుప్తా రూ.50 వేలు
65. మాలకొండయ్య పంగా రూ.50 వేలు
66. శ్రీనివాసరావు రూ.50 వేలు
67. ఆలపాటి రామచంద్రారావు రూ.50 వేలు
68. వీఎస్ఎస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.25 వేలు
69. శ్రీరాజా పబ్లిక్ స్కూల్ గోకవరం రూ.25 వేలు(ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేత)
70. ఎమ్.ఉమామహేశ్వరరావు రూ.25 వేలు
71. మదమంచి వివేక్ రూ.20 వేలు
72. కె.విష్ణువర్ధన్ రావు రూ.20 వేలు
73. ధనుంజయ ఫౌండేషన్ రూ.15,016
74. రాజ్ కిరణ్ రోడ్ లైన్స్ రూ.10 వేలు
75. ఎస్.అప్పారావు రూ.10 వేలు
76. కలిపిండి తనుష్ రూ.10 వేలు... అందించారు. వీరిని సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.


రూ.25 కోట్ల విరాళం అందజేస్తున్న అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ


రూ.5 కోట్ల చెక్కు అందజేస్తున్న ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు


రూ.2,22,70,749 కోట్లు అందజేస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు, ప్రజలు


రూ.1,00,10,116 కోట్లు అందజేస్తున్న విజయవాడ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు


రూ.కోటి చెక్కు అందజేస్తున్న పశ్చిమగోదావరి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు


తాడేపల్లిగూడెం టీడీపీ తరఫున రూ.30 లక్షల చెక్కు ఇస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ వలవల బాబ్జి, నాయకులు, కార్యకర్తలు


ఏపీ గ్రామీణ వికాస బ్యాంక్ నుంచి రూ.60 లక్షలు అందజేస్తున్న కె.ప్రతాప్‌రెడ్డి


రూ.30 లక్షలు అందజేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు


రూ.20 లక్షలు అందజేస్తున్న అమరావతి సర్కిల్ స్టేట్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ఎస్.రామచంద్రరావు

చైతన్యరథం

# బాధితులకు బాసట..
# స్పందించిన హృదయాలు

- వరద బాధితుల సహాయ నిధికి విరాళాల వెల్లువ
- మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత

అమరావతి(చైతన్యరథం): సాటి మనుషులకు కష్టం వస్తే, సాయంగా నిలిచేందుకు వేలాది హృదయాలు స్పందిస్తున్నాయి. ఆపన్న హస్తం అందిస్తున్నాయి. ఉండవల్లి నివాసంలో గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ని కలిసిన దాతలు విజయవాడ వరద బాధితుల కోసం విరాళాల చెక్‌లను అందజేశారు. వరద కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు విరాళాలు అందజేసిన అందరికీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

### విరాళాలు అందించిన దాతలు

కెవి రావు (శ్రీ సాయి లక్ష్మీ కన్స్ట్రక్షన్స్-విజయవాడ) -రూ.50 లక్షలు

ఎ శ్రీనివాస్ (ఎస్ ఆర్ ఆర్ ప్రాజెక్ట్స్-హైదరాబాద్)- రూ.50 లక్షలు

ఏపీ టెక్స్ టైల్ మిల్స్ అసోసియేషన్ సభ్యులు-రూ. 30 లక్షలు

సుబ్బారావు (ఏపీ మోటార్స్ మర్చంట్స్ అసోసియేషన్) -రూ.26 లక్షలు

ఏపీ కాటన్ అసోసియేషన్ - రూ.10 లక్షలు

ఎస్ ఏడుకొండలు (నార్త్ ఈస్ట్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - గుంటూరు)- రూ.5 లక్షలు

అక్కినేని సత్య శ్రీధర్, విద్యార్థులు (ట్రిపుల్ ఐటీ నూజివీడు)- రూ. 2,82,313/-

సిహెచ్ రామారావు (ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్)- రూ.2 లక్షలు

కేశాని చంద్రశేఖర రావు, (ది గుంటూరు జిల్లా ఆటోమొబైల్ మర్చంట్స్ అసోసియేషన్)- రూ. 2లక్షలు

ఆదిశంకర్ దులాల- రూ.1.50 లక్షలు

-పెనుబల్లి కృష్ణ చైతన్య, (ఎవెన్యూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ -నెల్లూరు)- రూ.లక్ష

నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి(నెల్లూరు)-రూ.లక్ష

మాగం సురేంద్రబాబు (గుంటూరు)- రూ.లక్ష

కే గోవిందరావు( మంగళగిరి వెటరన్ ఆర్గనైజేషన్)- రూ. లక్ష

ఎం కమల్‌కుమార్ (విశ్రాంత సైనిక సంక్షేమ సంఘం- తెనాలి)- రూ.60,378/-















## వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

విజయవాడ(చైతన్యరథం): సింగ్ నగర్ టీడీపీ కార్యాలయం వద్ద గురువారం ఉత్తర అమెరికా తెలుగు సంఘం సహకారంతో సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళ ఆధ్వర్యంలో వరద బాధితులకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు చేతులమీదగా వంట సామగ్రి, బియ్యం, గోధుమ పిండి, వం ట నూనె, కందిపప్పు, చెట్నీ పప్పు, పసుపు, కారం, ఉప్పు కిట్లను అందజేశారు. ఈ సం దర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ విజయవాడ వరదల్లో నష్టపోయిన చిరు వ్యాపారు లకు, చిన్నచిన్న షాపులు ఉండే వారికి రూ.25 వేల ఆర్థికసాయం చేస్తున్నామని తెలిపారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ సాయం అందుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలే కాక దేశ విదేశాల్లోని తెలుగు వారు వరద బాధితులకు అన్నిరకాలుగా సాయమందిస్తున్నారని కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, పైడి శ్రీను, ఘంటా కృష్ణమోహన్, అన్వర్, బాషా, గొట్టిముక్కల శేషంరాజు, తదితరులు పాల్గొన్నారు.



# యువనేత లోకేష్‌కు ప్రజల బ్రహ్మారథం







చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ప్రారంభించేందుకు గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. యువనేతకు స్వాగతం పలికేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అభిమానుల తాకిడితో ఎయిర్ పోర్టు పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఎయిర్ పోర్టు నుంచి రోడ్డుమార్గాన బంగారుపాళ్యం బయలుదేరిన మంత్రి లోకేష్‌ను స్వాగతిస్తూ దారి పొడవునా భారీ ఫ్లెక్సీలు, స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. రోడ్డు మార్గంలో ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు హర్ష ధ్వానాలతో స్వాగతం పలికారు. బంగారుపాళ్యం మార్గమధ్యలో అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చుతూ అభిమానాన్ని చాటుకున్నారు. రాత్రి 11గంటల సమయంలోనూ చిత్తూరు శివార్లలో భారీగా రోడ్డుపైకి వచ్చి యువనేతకు స్వాగతం పలికారు. యువనేత లోకేష్ కోసం అభిమానులు రోడ్ల వెంట బారులు తీరి వేచి చూశారు. రాత్రి 11.30 గంటల ప్రాంతంలో బంగారుపాళ్యం చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో రోడ్లపైకి వచ్చి యువనేతను స్వాగతించారు. యువనేత లోకేష్ బస చేసిన ప్రాంతానికి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. తమ గ్రామానికి యువనేత లోకేష్ రాకతో బంగారు పాళ్యం ప్రజలు కేరింతలు కొట్టారు. శుక్రవారం ఉదయం బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను మంత్రి లోకేష్ ప్రారంభించనున్నారు.











## వరద బాధితులకు రూ.40 వేల విరాళం

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు తమ వంతు సాయంగా ఆలమూరు మండలం మూలస్థానం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు డి.భాస్కరరావు, లాలం శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.40 వేలు విరాళం ఇచ్చారు. నగదును కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు ఆధ్వర్యంలో సహాయ నిధి ఖాతాకు జమ చేశారు. వారిని ఎమ్మెల్యే అభినందించి భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయాలని కోరారు.



## కర్నూలు నుండి విజయవాడకు రైలు సౌకర్యం కల్పించండి

- రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణను కోరిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

ఢిల్లీ: కర్నూలు టౌన్ నుండి విజయవాడ జంక్షన్ వరకు రైలు సౌకర్యం కల్పించాలని రైల్వేశాఖ సహాయ మంత్రి వి. సోమణ్ణను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి సోమణ్ణను గురువారం రాష్ట్ర మంత్రి భరత్ కలిసి రైల్వే సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్ నెట్ వర్క్ సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. ఇదే సమయంలో కర్నూలు నుండి రాజధాని అమరావతికి ప్రత్యక్ష రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాలతో సహా అధికారిక పనులకు హాజరు కావడానికి



అమరావతి చేరుకోవడానికి ఎంతో కష్టంగా ఉందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ పారిశ్రామిక కేంద్రం అభివృద్ధి చెందుతోందని వివరించారు. కర్నూలు జిల్లాలో అనేక వ్యాపార కార్యకలాపాలు సాగుతున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి భరత్ తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముంబైతో కర్నూలు జిల్లా పారిశ్రామికవేత్తల వ్యాపార కనెక్టివిటీని మెరుగుపరచడానికి, కర్నూలు నుండి ముంబైకి వారంలో ఒకటి లేదా రెండుసార్లు రైలు సౌకర్యం కల్పించాలన్నారు. కర్నూలు టౌన్ నుండి విజయవాడ జంక్షన్ వరకు రోజువారీ రైలు సర్వీసును కల్పించాలని మంత్రి భరత్ కోరారు.






# డెల్టా దేవాలయాన్ని కూల్చే కుట్ర!?

రాజ్యకాంక్షతో రాష్ట్రద్రోహులు ప్రకాశం బ్యారేజ్ కూల్చడానికి కుట్రచేశారు. ఉనికే ప్రశ్నార్థకమైందన్న ఉక్రోషంతో ఏపీలో విపరీత, విషపరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. స్వలాభం కోసం వరదల సమయంలో ప్రకాశం బ్యారేజ్ ధ్వంసంచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటానికి కూడా వెనకాడని విషసంస్కృతి నెలకొన్నది రాష్ట్రంలో.

కృష్ణా నదిపై బెజవాడ వద్ద ఆనకట్ట నిర్మాణానికి పూర్వం డెల్టా ప్రాంతంలో పల్లెలన్నీ కడు దీనావస్థలో వుండేవి. కృష్ణానదిలో పారే నీరు వృధాగా సముద్రం పాలయ్యేది. సాగునీరు లేక నేల నిస్సారమై పంటలకు నోచుకోక బీడుపడి ఉండేవి. నదికి ఇరువైపులావున్న కరకట్టలు తగినంత ఎత్తులేకపోవడంతో వరదనీరు గట్లమీదుగా పొర్లి పరిసర గ్రామాలు నీట మునిగేవి. చెరువులు, బావులకింద పరిమిత విస్తీర్ణంలో మాత్రమే వరి పండించేవారు రైతులు. మిగిలిన ప్రాంతమంతా ఆరుతడి పంటలే. అనావృష్టి పరిస్థితుల్లో తినడానికి తిండి కూడా కరవే. తరచుగా సంభవిస్తున్న కరవు పరిస్థితులు నుంచి కృష్ణా డెల్టాను పరిరక్షించి సాగునీటి వసతి కల్పనకు కృష్ణా నదిపై బెజవాడ వద్ద ఆనకట్టను నిర్మించాలన్న ఆలోచన వుండేది. 1792లో సర్వేయర్ జనరల్ మేనేజర్ అలెగ్జాండర్ బీట్సన్ సూచనలపై క్షుణ్ణంగా పరిశీలన జరిపి, నివేదికను పంపమని మద్రాస్ ప్రభుత్వం ఖగోళ శాస్త్రజ్ఞుడు మైకెల్ టాపింగ్‌ను ఆదేశించింది. ఆయన మూడేళ్లు కృష్ణానది ప్రవాహ ప్రాంతాన్ని విస్తృతంగా సర్వే చేసి, బీట్సన్ సూచనలు బలపరుస్తూ, కృష్ణానదిపై ఆనకట్ట నిర్మాణమెంతో అవసరమని తన నివేదికలో పేర్కొన్నారు. కానీ అప్పటి ప్రభుత్వం ఆ నివేదికను పట్టించుకోకుండా సుమారు అర్ధ శతాబ్ద కాలం పక్కనపెట్టింది.

### కృష్ణా డెల్టాకు సాగునీటి సౌకర్యం అత్యవసరం

తర్వాత 1832-33 సంవత్సరంలో ఏర్పడ్డ గుంటూరు కరవువల్ల గుంటూరు, కృష్ణా జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. ఒక్క గుంటూరు జిల్లాలోనే మూడు లక్షల మంది ప్రజలు, రెండు లక్షల పశువులు మృత్యువాతపడ్డాయి. ప్రభుత్వానికి కోటి రూపాయలకు పైగా రెవెన్యూ నష్టం వాటిల్లింది. అయినా ప్రభుత్వంలో స్పందన లేదు. తర్వాత 1839లో కెప్టెన్ ఎడ్వర్డ్ బకుల్ అనే ఇంజనీరు గతంలో ఇంజనీర్లు చేసిన కృష్ణా ఆనకట్ట నిర్మాణ ప్రతిపాదనలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తెచ్చాడు. కానీ అదీ నిష్ప్రయోజనమైంది. తర్వాత 1847లో గోదావరిపై ఆనకట్ట నిర్మాణాన్ని చేపట్టిన మద్రాస్ ప్రభుత్వం, కృష్ణా ఆనకట్ట నిర్మాణాలపై మౌనం వహించింది. కానీ కృష్ణా డెల్టా ప్రజలనుండి ఆనకట్ట నిర్మాణం కోరుతూ పెద్దఎత్తున వత్తిడి, వినతులు రావడంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. అప్పుడు కృష్ణాడెల్టాకు సాగునీటి సౌకర్యం

> ఆనాడు ప్రజలకోసం పాటుపడే మహామహులకు జన్మనిచ్చిన తెలుగుగడ్డపై ఈనాడు జగన్‌లాంటి ప్రబుద్ధులు. రాష్ట్రద్రోహులు వుండటం తెలుగుప్రజల దౌర్భాగ్యం. విజ్ఞతతో వ్యవహరించాల్సిన విపక్షం విధ్వంసాలకు పూనుకోవడం గర్హనీయం. స్వలాభంకోసం అంతులేని కక్షతో 13.75 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు. విజయవాడ థర్మల్ పవర్ రోజుకు 2000 మెగావాట్ల విద్యుదుత్పత్తి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు నగరాలకు త్రాగునీరు అందించే ప్రకాశం బ్యారేజీని బరువైన ఇసుక బోట్లతో ఢీకొట్టి బ్యారేజీని కూల్చే కుట్రకు పాల్పడ్డారు వైసీపీ నాయకులు. భారీ బరువున్న బోట్లతో ఢీకొడితే గేట్లు దెబ్బతిని బ్యారేజీ కొట్టుకు పోవాలని, ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యాలన్న దురుద్దేశంతో మొత్తం ఐదు బోట్లతో విధ్వంస కుట్రకు ప్లాన్ చేశారు. లక్షలాది జీవితాల్లో వెలుగులు నింపుతున్న బ్యారేజ కూల్చి వేసి రాష్ట్రాన్ని అంధకారం చేయాలని. బ్యారేజీకి దిగువనున్న వందలాది వూళ్లను. లక్షలాది ప్రజలను జలసమాధి చేసేందుకు వ్యూహారచన చేయడం సహించరాని అంశం. తమ స్వలాభం కోసం ప్రజల ప్రాణాలను, ఆస్తులను కూడా ఫణం పెట్టడానికి వెనకాడటం లేదు విపక్ష నేతలు. ఆ పార్టీ నాయకుల సైకోయిజం రాష్ట్రానికి మహా ప్రమాదం, పెను శాపంగా పరిణమించింది.

కల్పించడానికి వివరణాత్మకమైన ప్రతిపాదనలు పంపమని ప్రభుత్వం సివిల్ ఇంజనీరు లెఫ్టినెంట్ హెచ్‌పి లేక్‌ను ఆదేశించింది. కృష్ణా డెల్టాకు సాగునీటి సౌకర్యం సమకూర్చటమనేది ప్రజల జీవన్మరణ సమస్యే కానీ, లాభనష్టాల వ్యవహారం కాదని బలంగా చెప్పారు. దాంతో అప్పటికే గోదావరి నదిపై ఆనకట్ట నిర్మాణాన్ని చేపట్టిన ఆర్థర్ కాటన్‌పై ఉన్న సంపూర్ణ విశ్వాసంతో, ఆయన మార్గదర్శకత్వంలో రూపొందించ బడిన కృష్ణా ఆనకట్ట ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించి 1851లో ఆమోదించింది. కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణం, ప్రధాన కాల్వల తవ్వకం పనులు 1852లో ప్రారంభమై.. 1855నాటికి పూర్తిచెయ్య బడ్డాయి. నిర్మాణ సమయంలో ఎటువంటి మిషనరీ లేకుండా, ప్రవాహాన్ని మళ్ళించడం, ఎంతో కష్టమైన కృష్ణా లోయలో మూడేళ్లలో ఆనకట్టను నిర్మించడ మంటే ఆషామాషీ కాదు. ఆర్థర్ కాటన్, కెప్టెన్ ఆర్ యొక్క సాంకేతిక పరిజ్ఞానం, దృఢసంకల్పం, అవిరళ కృషివల్లనే ఆ మహత్కార్యం సాధ్యపడింది.


తొండపు దశరథ జనార్ధన్,
టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు

### కాటన్ దొర, ప్రకాశం పంతులు చొరవ వల్లనే బ్యారేజీ నిర్మాణం

మొదట్లో ఈఆనకట్ట ద్వారా 5,80,000 ఎకరాలకు మాత్రమే సాగునీటి సౌకర్యం కల్పించబడగా, 1894లో తలుపులను బిగించి, ఆనకట్ట ఎత్తును మరో 3 అడుగులకు పెంచడంవల్ల ఆయకట్టు విస్తీర్ణం 8 లక్షల ఎకరాలకు పెరిగింది. తర్వాత 1925లో 3 అడుగుల స్థానంలో ఆరడుగుల తలుపులను బిగించడంవల్ల ఆయకట్టు 12 లక్షల ఎకరాలకు పెరిగింది. ఒక శతాబ్దకాలం డెల్టా ప్రాంతానికి ఆయువుపోసి సిరులు పండించిన ఆనకట్ట క్రమంగా శిథిలావస్థకు చేరి 1952 సెప్టెంబర్ 9న గండి పడింది. అప్పుడు మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు శిధిలావస్థకు చేరిన ఆనకట్ట స్థానంలో బ్యారేజిని నిర్మించాలని అత్యవసర ఆదేశాలు ఇచ్చారు. వెంటనే బ్యారేజీ నిర్మాణం ప్రారంభమై 1957 డిసెంబర్ 24నాటికి పూర్తై అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిచే జాతికి అంకితం చెయ్యబడింది. దానివల్ల కృష్ణా డెల్టా ఆయకట్టు 13.75 లక్షల ఎకరాలకు స్థిరీకరించబడింది. ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు చొరవవల్లనే బ్యారేజీని చేపట్టినందువల్ల దానికి ప్రకాశం బ్యారేజ్ అని నామకరణం చేయబడింది. ఆనాడు కాటన్ దొర మన దేశానికి వచ్చి ఉండకపోతే అప్పట్లో ఆనకట్ట నిర్మాణం జరిగి ఉండేది కాదని, తర్వాత ప్రకాశం పంతులు చొరవ తీసుకొని ఉండకపోతే బ్యారేజీ నిర్మాణం అంతా త్వరగా జరిగేది కాదని చెబుతుంటారు.

### బ్యారేజ్ నిర్మాణంతో కృష్ణా, గుంటూరు జిల్లాలు సర్వతోముఖాభివృద్ది

ఆనాడు ఎటువంటి ఆధునిక సౌకర్యాలు లేక నిస్తేజమై,ఒక కుగ్రామంగా పడివున్న బెజవాడ ఈనాడు సకల సౌకర్యాలతో విజయవాడగా సర్వతోముఖాభివృద్ధి చెంది నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తుత రాజధాని అమరావతికి కేంద్రస్థానంగా ఉందంటే, కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు పాడిపంటలతో, పసిడి రాసులతో, సిరిసంపద లతో తులతూగుతూ, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారంటే దానికి కారణం కాటన్ దొర- ప్రకాశం పంతులు చలవే అని చెప్పాలి. ఆనాడు ప్రజలకోసం పాటుపడే మహామహులకు జన్మనిచ్చిన తెలుగుగడ్డపై ఈనాడు ఇటువంటి ప్రబుద్ధులు, రాష్ట్రద్రోహులు వుండటం తెలుగుప్రజల దౌర్భాగ్యమని చెప్పాలి. విజ్ఞతతో వ్యవహరించాల్సిన విపక్షం విధ్వంసానికి పూనుకోవడం గర్హనీయం. స్వలాభంకోసం అంతులేని కక్షతో 13.75 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు, విజయవాడ థర్మల్ పవర్ రోజుకు 2000 మెగావాట్ల విద్యుదుత్పత్తి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు నగరాలకు త్రాగునీరు అందించే ప్రకాశం బ్యారేజీని ఒక్కొక్క ఐరన్ బోటు 50 టన్నులు బరువు ఉంటుంది. అందులో మరో 50 టన్నులు ఇసుక నింపిన బోట్లతో ఢీ కొట్టి బ్యారేజి కూల్చే కుట్రకు పాల్పడ్డారు వైసీపీ నాయకులు. భారీ బరువున్న బోట్లతో ఢీకొడితే బ్యారేజి గేట్లు దెబ్బతిని కొట్టుకు పోవాలని, ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యాలన్న దురుద్దేశంతో మొత్తం ఐదు బోట్లతో బ్యారేజీ గేట్లను ఢీకొట్టే విధంగా వైసీపీ నాయకులు ప్లాన్ చేశారు. వారి పార్టీకి చెందిన మూడు రంగులు వేసిన పడవలను విడివిడిగా నది ఒడ్డున లంగరు వేసి ఉంచాలి. కానీ ఇక్కడ మాత్రం ఇసుక నింపిన మూడు పడవలను జట్టుగా కలిపి ప్లాస్టిక్ తాళ్లతో కట్టి నదిలోకి వదలాల్సిన అవసరం ఏమిటి? ఏ పడవకు ఆ పడవను లంగరేసి గట్టిగా కట్టమని స్థానికులు హెచ్చరించినా బోట్ల యజమానులు పట్టించుకోలేదని, ఆ బోట్లు బ్యారేజిని ఢీకొడితే బ్యారేజీ దెబ్బతినే ప్రమాదం ఉందని చెప్పినా నిర్లక్ష్యం చేశారని పోలీసులకు స్థానికులు కొందరు చెప్పారు. ఒక్కొక్క బోటు వంద టన్నుల బరువుతో 67, 69, 70 గేట్ల కౌంటర్ వెయిట్లను బలంగా ఢీకొట్టడంతో ఆ సిమెంటు దిమ్మెలు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ వాస్తవానికి అవి గేట్లను గనుక ఢీకొట్టి ఉంటే, భారీగా నష్టం వాటిల్లి వుండేది. దాదాపు 170 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రకాశం బ్యారేజీకి ఇటీవల రికార్డు స్థాయిలో 11.42 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన సమయంలో కుట్రపూరితంగా ఐదు బోట్లు గేట్లను బలంగా ఢీకొట్టి బ్యారేజీ డ్యామేజీ అయ్యేలా వ్యవరించారు. 1857 నుంచి దాదాపు 13.75 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది మందికి తాగునీటిని, రోజుకు 2000 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్న, లక్షలాది జీవితాల్లో వెలుగులు నింపుతున్న బ్యారేజి కూల్చి వేసి రాష్ట్రాన్ని అంధకారం చేయాలని, బ్యారేజీకి దిగువనున్న వందలాది వూళ్లను, లక్షలాది ప్రజలను జలసమాధి చేసేందుకు ప్రకాశం బ్యారేజీని కూల్చివేసేందుకు వ్యూహరచన చేసారు. తమ స్వలాభం కోసం ప్రజల ప్రాణాలను, ఆస్తులను కూడా ఫణంగా పెట్టడానికి సైతం వెనకాడటం లేదు విపక్ష నేతలు. ఆ పార్టీ నాయకుల సైకోయిజం రాష్ట్రానికి పెను ప్రమాదంగా, శాపంగా పరిణమించింది. ప్రకాశం బ్యారేజీని భారీ వెయిట్‌వున్న ఐరన్ బోట్లతో ఢీకొట్టి ధ్వంసం చేయాలని చూసిన ఘటనపై విచారణ చేయించి దీని వెనుక ఎంతటి పెద్దవారు వున్నా ప్రభుత్వం కఠినంగా శిక్షించాల్సి వుంది.

# స్వర్ణాంధ్ర లక్ష్యంగా

# 2047 విజన్ డాక్యుమెంట్



- ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాలి
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో అభివృద్ధే ధ్యేయం
- ఈనెల 21 నుంచి ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాల సేకరణ
- అక్టోబరు 5 వరకు మండల, మున్సిపల్, గ్రామస్థాయి సదస్సులు
- పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు
- సెప్టెంబరు 30 నాటికి మండల స్థాయి ప్రణాళికలు ఖరారు కావాలి
- అక్టోబరు 15లోగా ప్రాధాన్యతా అంశాలతో జిల్లా ప్రణాళికలు
- నవంబరు 1న స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం

అమరావతి(చైతన్యరథం): కేంద్రప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి నవంబరు 1న ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047విజన్ ప్రణాళిక ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. 2047నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకుపైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఏపీ 974 కి.మీ పొడవున సుముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉందని, ప్రస్తుతం ఉన్న పోర్టులతో పాటు కొత్తగా మూలపేట, గంగవరం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.పోర్టు ఆధారిత పరిశ్రమలు కూడా తీరప్రాంత జిల్లాల్లో ఏర్పాటవుతున్నాయని, ఎగుమతి, దిగుమతులకు పెద్దఎత్తున అవకాశాలు వస్తాయని వివరించారు. వ్యవసాయంతో పాటు ఆక్వారంగం కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతోందని, అందువల్ల బ్లూ ఓషన్ ఎకానమీని దృష్టిలో ఉంచుకుని ఐదేళ్ల కాలానికి జిల్లా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు.అదేవిధంగా ప్రభుత్వ ప్రాధాన్యాలైన జీరో పేదరికం, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్, డేటా సెంటర్,ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ వంటి గ్రోత్ ఇంజన్లు ఉన్న జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన ఉదాహరణకు అరకు కాఫీ వంటి జిల్లా ప్రాముఖ్యం కలిగిన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఐదేళ్ల విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు. అదే విధంగా జిల్లా ప్రణాళిక ఆధారంగా చేసుకుని మండల స్థాయిలో ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని చెప్పారు.

### ప్రాధ్యానతా అంశాలతో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్

ముఖ్యంగా గ్లోబల్ హై వాల్యూ అగ్రి అండ్ ప్రోసెసింగ్ పవర్ హౌస్, పరిశ్రమ ఆధారిత నైపుణ్య పెంపుదల విద్య, తూర్పుతీరంలో లాజిస్టిక్స్ కేంద్రంగా ఎదగడం, పారిశ్రామిక /పునరుత్పాదకాలకు కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దడం వంటి అంశాల ప్రాధాన్యతతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించనున్నట్టు చెప్పారు. అలాగే అత్యున్నత నాణ్యత, నెక్స్ట్ జనరేషన్ సర్వీసెస్ హబ్‌గా, ప్రధాన పర్యాటక కేంద్రంగా, వృద్ధి కేంద్రాలుగా మహా నగరాలు, సాంకేతికతతో కూడిన అందుబాటులో ఉండే వైద్యం, గౌరవ ప్రదమైన సురక్షిత, ఉత్పాదక జీవితం, వాతావరణం, మొదట ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం, సుస్థిర ప్రభుత్వం, డిజిటల్ సుపరిపాలన, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక విధానంతో కూడిన రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు ప్రజలు, వివిధ స్టేక్ హోల్డర్ల నుంచి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

ఇందుకోసం క్యూఆర్ కోడ్‌తో కూడిన ముసాయిదా డాక్యుమెంట్‌ను ఈనెల 21 నుంచి అక్టోబరు 5 వరకు ఐటీ విభాగం ద్వారా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం అక్టోబరు 5లోపు వివిధ వర్గాల నుంచి అనగా లీడ్ డిస్ట్రిక్ మేనేజర్లు, ఇండస్ట్రియల్ చాంబర్ అసోసియే షన్లు, రైతులు సంఘాలు, ఆక్వా సంఘాలు తదితరుల నుంచి ఫీడ్ బ్యాక్‌ను తీసుకుంటామని చెప్పారు.

### ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సదస్సులు

ఈనెల 21 నుంచి అక్టోబరు 5లోగా స్వర్ణాంధ్ర 2047 విజన్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మండల,మున్సిపల్, గ్రామపంచాయతీ స్థాయిల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.అలాగే జిల్లా కలెక్టర్ల స్థాయిలో రైతులు, ప్రముఖ వ్యక్తులు, వివిధ చాంబర్లు, ఇతర సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. అంతేగాక జిల్లా స్థాయిలో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితర ప్రజాప్రతి నిధులతో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. విద్యార్థుల్లో కూడా అవగాహన కల్పించేందుకు అవే తేదీల మధ్య వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తృత్వ తదితర పోటీలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామవార్డు సచివాలయాలు, పీఆర్ అండ్ ఆర్‌డీ, ఎంఏయూడీ, పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖల పరిధిలోని వారి మొబైల్ ఫోన్లకు వాట్సాప్ సందేశాలు పంపాలని ఆదేశించారు.అలాగే ప్రణాళిక, సమాచారశాఖల ద్వారాపోస్టర్లు,హెూర్డింగ్‌లు,వీడియో డాక్యుమెంట్ల ప్రదర్శనతోపాటు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

### నవంబర్ 1న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా ఈనెల 30 నాటికి మండల ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉందని, అక్టోబరు 15 నాటికి జిల్లా విజన్ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉందని సూచిందారు. అక్టోబరు 16-20 మధ్య స్వర్ణాంధ్ర 2047 ముసాయిదా ప్రణాళికను నీతి ఆయోగ్ ఖరారు చేశాక అక్టోబరు చివరివారంలో దానిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ చేసి వారిచ్చే సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకున్నాక అక్టోబరు 28న స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఖరారు చేయనున్నట్టు తెలిపారు.

నవంబరు 1న స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను లాంచనంగా ఆవిష్కరించడం జరుగుతుందని చెప్పారు.అంతకు ముందు రాష్ట్ర ప్రణాళికాశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళిక ఉద్దేశాలను పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యాశాఖ, ఐటీ శాఖ కార్యదర్శి సౌరవగౌర్ ఆయా శాఖల పరంగా తీసు కుంటున్న చర్యలను వివరించారు. పలువురు జిల్లా కలెక్టర్లువారి జిల్లాల్లో ప్రాధాన్యత కలిగిన అంశాల ఆధారంగా ఐదేళ్ల జిల్లా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, గ్రామ వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ హరినారాయణ, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి, ఆశాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రణాళికాశాఖ జె.ఎస్.అనంతశంకర్ తదితర అధికారులు, వర్చువల్‌గా వివిధ శాఖల కార్యదర్శులు, శాఖాధి పతులు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు వాస్తవం

- జగన్‌రెడ్డి పాలనలో దేవుడి ప్రసాదంతోనూ ఆటలు
- పెద్దఎత్తున అవినీతికి పాల్పడింది కాక ప్రమాణమా?
- దేవుడన్నా వారికి భయభక్తులు లేవని అర్థమవుతోంది
- అప్పటి వైసీపీ టీటీడీ మాజీ చైర్మన్ వ్యాఖ్యలు సత్యదూరం
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్

మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో టీటీడీ దేవుడి ప్రసాదమైన లడ్డూలను సరైన ప్రమాణాలు లేకుండా కూరగాయలు, ఇతర జంతువుల కొవ్వు పదార్థాలు కలిపిన నెయ్యితో తయారుచేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పింది వాస్తవమని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కమీషన్ల కోసం ఊరూ పేరూ లేని సంస్థలను పట్టుకుని ఎక్కడెక్కడ నుంచో టీటీడీ నెయ్యి సేకరణ చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. 2023 ఫిబ్రవరిలో అప్పటివరకు ఉన్న సరఫరా దారులను కాదని 'మల్టీ వెండర్ కాంట్రాక్ట్ సిస్టమ్' ద్వారా నెయ్యి సేకరణ చేయాలని తిరు మల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది వాస్తవం కాదా? అని నిలదీశారు. 15 సంవత్స రాలుగా కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నుంచి నెయ్యి కొనుగోలు చేసే టీటీడీ.. 2023 ఫిబ్రవరిలో మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌కు చెందిన 'మల్ గంగ మిల్క్ అండ్ ఆగ్రో ప్రోడ క్ట్స్' నుంచి ఎవ్వరూ ఇవ్వని తక్కువ ధర అని చెప్పి వారికి 10 లక్షల టన్నుల నెయ్యి ఆర్డర్ ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

### థర్డ్ పార్టీ ల్యాబ్‌లలో అనుకూలంగా నాణ్యతా పరీక్షలా?

ఆ రివర్స్ టెండర్‌లో ఎల్2గా వచ్చిన సంస్థ.. ఎల్1 అయిన 'మల్ గంగా' సంస్థ ఇచ్చిన ధరకు మేము సరఫరా చేయలేమంటూ చెప్పిందంటే ఆ ఎల్1 సంస్థ నెయ్యి నాణ్యత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. అలాగే అంతకు ముందు ఢిల్లీకి చెందిన ఆల్ఫా మిల్క్ ప్రోడక్ట్స్‌కు కూడా ఆర్డర్ ఇచ్చారు కదా అని గుర్తు చేశారు. ఆయా ప్రైవేటు సంస్థలు సరఫరా చేసిన నెయ్యిని స్వయంగా నాణ్యతా పరీక్షలు చేసి టీటీడీ వారు నిర్ధారించుకున్నారా అంటే జవాబు లేదనే వస్తుందన్నారు. రివర్స్ టెండరింగ్ చేశాం.. ల్యాబ్ రిపోర్ట్ ద్వారా నాణ్యతను పరిశీలించామని అప్పటి ఈవో ధర్మారెడ్డి చెప్పారు.



కానీ అవన్నీ థర్డ్ పార్టీ ప్రైవేటు ల్యాబ్స్ మాత్రమేనని..అంతేకాని మైసూర్, సీఎఫ్‌టీఆర్ఐ వంటి ప్రభుత్వ సంస్థలు ఇచ్చిన రిపోర్టు కావని తెలిపారు. ఢిల్లీ, మహారాష్ట్ర సంస్థలు సరఫరా చేయడానికి ల్యాబ్ రిపోర్ట్స్ కావాలి కాబట్టి థర్డ్ పార్టీ ప్రైవేటు ల్యాబ్‌ల నుంచి వారికి కావాల్సిన రిపోర్టులు తెచ్చి ఇచ్చారు. ఆ రిపోర్టులనే టీటీడీ మహా ప్రసాదంగా స్వీకరించిందన్నారు. అందుకే లడ్డూలలో నాణ్యత, రుచి మాయమైంది.

### టీటీడీకి నాణ్యతా ప్రమాణాలు కొలిచే సౌకర్యం లేదు

ఇప్పటివరకు రోజుకు 15 వేల టన్నుల నెయ్యి వాడే టీటీడీకి ఎఫ్ఎస్ఎస్ఏఐ టెస్టింగ్ ఫెసిలిటీ లేదు. లడ్ల తయారీ సంఖ్యను పెంచారు కానీ ఆ లడ్ల నాణ్యతను కొలిచే ప్రక్రియను వైసీపీ జమానా లోని టీటీడీ బోర్డు మరిచిందని మండిపడ్డారు. 2019లో అప్పటి టీడీపీ హయాంలో కూడా కొన్ని ఇతర సంస్థలకు స్వల్ప సంఖ్యలో నెయ్యి సరఫరా ఇవ్వడం జరిగిందని, కానీ అవి ప్రభుత్వ కోఆపరేటివ్‌లో భాగంగా నడిచే తమిళనాడు పాల ఉత్పత్తిదారులు సంఘం, ఆవిన్ వంటివని తెలిపారు. తామేదో రాజస్థాన్ నుంచి పశువులను తెచ్చి దేవుడి లడ్లకు ఆ నెయ్యినే వాడుతున్నామని నిన్న చెప్పిన మాజీ చైర్మన్ ఎస్వీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలు కూడా సత్యదూ రమేనని వివరించారు. 2002 ఏప్రిల్‌లో నెయ్యి వాడకంలో స్వావలంబన అంటూ దేశీయ నెయ్యి తయారీ కోసం తిరుపతిలో ఒక యూనిట్ పెట్టారు. కానీ దాని స్థాపిత సామర్థ్యం కేవలం రోజుకు 60 కిలోలు మాత్రమే కాగా టీటీడీకి రోజూ కనీసం 15వేల కిలోల నెయ్యి అవసరమన్నారు. దేవుడి ప్రసాదంగా భక్తులు ప్రీతిపాత్రంగా స్వీకరించే లడ్ల తయారీలో కూడా ఇంత పెద్దఎత్తున అవినీతికి పాల్పడినదే కాకుండా మళ్లీ వెంకటేశ్వరుడి ముందు ప్రమాణం చేయడానికి సిద్ధమైన వైసీపీ నాయకులను చూస్తుంటే వీళ్లకు దేవుడంటే కూడా కించిత్ భయం కూడా లేదని అర్థమవుతోందని.. అందుకే దేవస్థానంలో ఏ బంకూ లేకుం డా అవి'నీతి' ఐదేళ్లు తాండవమాడిందని ధ్వజమెత్తారు.

# గ్రీవెన్స్‌లో మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి

- చిన్నారి వైద్యానికి రూ.20 వేల ఆర్థికసాయం
- మెరుగైన చికిత్స కోసం అధికారులకు ఆదేశాలు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీల స్వీకరణ
- పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, అశోక్‌బాబు
- సమస్యలు చెప్పుకునేందుకు తరలివచ్చిన ప్రజలు



మంగళగిరి(చైతన్యరథం): నాలుగేళ్ల తన పాపకు చిన్న మెదడు ఎదుగుదల లేదు.. కూర్చోవడం, నడవడం, మాట్లాడటం లేదు.. ట్రీట్‌మెంట్‌కు హైదరాబాద్ తీసుకెళ్లమని చెబుతున్నారు.. ఇప్పటికే పాప చికిత్సకు లక్షలు ఖర్చుచేశాం.. ఇక తమ వద్ద డబ్బులు లేవు.. తమను ఆదుకుని పాప చికిత్సకు ఆర్థిక సాయం చేయాలని తిరుపతి జిల్లా నాయుడు పేటకు చెందిన బి.రంజిత్ వేడుకున్నాడు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో తన సమస్యను వివరించగా పాప పరిస్థితికి చలించిపోయిన విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే వారికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకున్నారు. గురువారం ప్రజా వినతుల కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటితో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలు తరలివచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నారు.

## వైసీపీ నాయకుడి బెదిరింపులపై ఫిర్యాదు

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి కి చెందిన తలారి రంగారావు తన సమస్యను వివరిస్తూ తాను మాల కులానికి చెందిన వాడనని.. 2018లో టాటా హిటాచీ ఎక్స్‌కవేటర్‌ను కొనుగోలు చేసి వైసీపీ నాయకుడు జి.కొండూరు ఎంపీపీ వేములకొండ తిరు పతిరావు, వేములకొండ సాంబశివరావులకు నెలకు రూ.1,40,000 చొప్పున అద్దెకు నిమిత్తం ఇచ్చినట్లు చెప్పారు. 2022 ఫిబ్రవరి తరువాత అద్దె చెల్లించక పోవడంతో వెళ్లి అడిగితే అద్దె చెల్లించేది లేదు.. బండి ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాల, మాదిగ నాకొడుకులంటూ తిడుతూ భయపెడు తున్నారని.. న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

- తన భూమిని ఆన్‌లైన్ చేయకుండా అధికారులు తాత్సారం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గుంటూరు జిల్లా తాడికొండ మండలానికి చెందిన చుంటు సీతమ్మ ఫిర్యాదు చేసింది. గ్రీవెన్స్‌లో అర్జీలు ఇచ్చి మండల కార్యాలయానికి వెళితే సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించామని తప్పుడు మెసేజ్‌లు పంపుతున్నారని తెలిపింది. అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వేడుకుంది.



- గతంలో అనేక సంవత్సరాలు వాచ్‌మెన్‌లుగా పనిచేస్తూ.. ఐటీఐ అర్హత ఉన్న వారిని షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించాలన్న కోర్టు ఆదేశాల మేరకు తాము స్కిల్ ఆపరేటర్లుగా నియ మితులయ్యామని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తెలిపారు. అయితే స్కిల్ వర్కర్లకు ఇస్తున్న వేతనం కాకుండా సదరు వాచ్‌మెన్‌కు ఇస్తున్న జీతం కంటే తక్కువ వేతనం ఇస్తున్నారని మొరపెట్టుకున్నారు. తమకు స్కిల్ ఆపరేటర్లకు అందే జీతం ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

## టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే అన్యాయం చేస్తున్నారు

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి చెందిన మాలేపాటి రవీంద్ర సమస్యను వివరిస్తూ తమ సొంత మండలంలో వైసీపీ పార్టీకి చెందిన వారిని స్థానిక ఎమ్మెల్యే తన వర్గంగా చేర్చుకుని టీడీపీని రెండు వర్గాలుగా చీల్చి అటు పార్టీకి ఇటు తమకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని వాపోయారు. ఆయన వ్యవహారశైలితో తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి నేడు నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 42 సంవత్సరాలుగా టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

- ఏలూరు జిల్లా నిడమర్రు మండలం ఆముదాలపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో తమ భూమి 4.55 సెంట్లు ముదునూరి గోపాలకృష్ణంరాజు వారి కుమార్తె దివ్య కబ్జా చేశారని ఓగిరాల మహేష్‌బాబు ఫిర్యాదు చేశారు. దీనిపై కోర్టుకు వెళ్లగా ఆ భూమి మాకే అప్ప గించమని.. వారిని ఖాళీ చేయించాలని ఉత్తర్వు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వారిని ఖాళీ చేయించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## బకాయిలు ఇప్పించాలని షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల ఆవేదన

నెల్లూరు జిల్లా కోవూరు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు 230 మంది విజ్ఞప్తి చేస్తూ తాము షుగర్ ఫ్యాక్టరీలో కన్సాలిడేట్ ఎన్ఎంఆర్‌లుగా గత 40 సంవత్సరాలుగా పనిచేసి ఉన్నామని తెలిపారు. యాజమాన్యం ఫ్యాక్టరీని 2013లో మూసివేసినా తమకు రావాల్సిన బకాయిలు ఇంకా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని వారు అభ్యర్థించారు.

- ట్రాన్స్‌ఫార్మర్, కరెంట్ స్తంభాలు, సర్వీస్ నెంబర్ కోసం 16 సంవత్సరాల నుంచి తిరుగుతున్నానని.. ట్రాన్స్‌ఫార్మర్, లైన్ బిగించినా సర్వీస్ నెంబర్ ఇవ్వలేదని మంత్రి గొట్టిపాటికి అట్లూరి వేణుగోపాల్, అటలూరి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. సర్వీస్ నెంబర్ ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.
- విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం మధుపాడ గ్రామానికి చెందిన ఎన్.శ్రీనివాసరా వు విజ్ఞప్తి చేస్తూ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 1లో గల 8.13 సెంట్ల భూమిలో 1.30 సెంట్లను బీసీ కాలనీకి కేటాయించగా మిగతా భూమిని 22ఏలో పెట్టారని వివరించారు. దాంతో క్రయ విక్రయాలు ఆగిపోయి ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## స్థలాన్ని కబ్జా చేసి రాజీకి రమ్మంటున్నాడు

నంద్యాల టౌన్‌లో వారసత్వంగా వచ్చిన నాలుగు సెంట్ల స్థలాన్ని కొట్టేసేందుకు కె.నారాయణరెడ్డి ప్రయత్నించగా కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని నంద్యాల టౌన్‌కు చెందిన ఎన్.రమాదేవి తెలిపింది. స్థలాన్ని కొట్టేసేందుకు యత్నించిన వ్యక్తి చనిపోయినా జి.గణేష్ అనే మరో వ్యక్తి స్థలాన్ని కబ్జా చేసి సెటిల్‌మెంట్‌కు రమ్మని బెదిరిస్తున్నాడని ఫిర్యాదు చేసింది.

- 2018 డీఎస్సీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ స్పోర్ట్స్ కోటాలో జిల్లా విద్యాశాఖ, కలెక్టర్ ధృవీకరించిన మెరిట్ లిస్ట్‌లో మొదటి ప్లేస్‌లో ఉన్న తనకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చి 4 రోజులు పాఠశాలకు వెళ్లి ఉద్యోగం నిర్వహించిన తరువాత కూడా తనను ఆపి అక్ర మంగా ఈ.మహేష్ అనే వ్యక్తికి ఉద్యోగం ఇచ్చారని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజవర్గం కంబదూరు మండలం కూరాకులపల్లి గ్రామానికి చెందిన గాజుల పుష్పవతి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ అక్రమానికి పాల్పడిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె. సురేష్‌కుమార్ బంధు ప్రీతితో ఈ పనిచేశారని వివరించింది. ఈ అక్రమ నియామకంపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విన్నవించుకుంది.







# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

- మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్
- వరద ప్రాంతాల్లో మసీదులకు మైకు సెట్లు, కార్పెట్ల పంపిణీ



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇదే లక్ష్యంతో కార్యాచరణ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకుసాగుతుందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ తెలిపారు. గురువారం విజయవాడలో వరద విపత్తుతో ముంపునకు గురైన ప్రాంతాలలో నష్టపోయిన 60 మసీదులకు గురువారం మైక్ సెట్లు, ముసల్లాలు (కార్పెట్) పంపి ణీ చేశారు. అంజుమన్ అహలే ఇస్లాం ప్రొద్దుటూరు కడప జిల్లా, కర్నూల్ ముస్లిం సోదరులు, జాహిద్ అలీఖాన్ ఆధ్వర్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సహకారం తో కార్యక్రమం జరిగింది. మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. కొత్త మసీదుల నిర్మాణం, మసీదుల, మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు, ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు, దుల్హన్ పథకం, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసి టీడీపీ పెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 1000 రోజుల ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు. వరద ముంపు బాధితులను ఆదు కునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే పరిహారం ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మసీదులు పూర్తిగా వరద నీటితో మునిగిపోయి నీటి మోటార్లు, మైక్ సెట్లు, స్పీకర్లు, జానిమాజ్లు దెబ్బతిని మసీదుకు లక్ష నుంచి రెండు లక్షల నష్టం వాటిల్లినట్టు చెప్పారు. అయితే ప్రభుత్వం దగ్గర ఉన్న నిధుల సమస్యను గుర్తించి అన్ని తన వంతు కర్తవ్యంగా రాయలసీమ ప్రాంతంలో ముస్లింలు అధికంగా ఉన్నందున కొంత మంది ముఖ్య నాయకులతో వాటికి మరమ్మతులు చేయించేందుకు కార్యాచరణ రూపొం దించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. బోర్డు సీఈవో నివేదిక మేరకు దాదాపు 60 మసీదు లలో వరద ప్రభావానికి దెబ్బతిన్నట్టుగా గుర్తించడం జరిగిందని చెప్పారు. వాటికి తక్షణసాయంగా కడప జిల్లా ప్రొద్దుటూరు, కర్నూలుకు చెందిన ముస్లిం సోదరులు మొదటి విడతగా మైక్ సెట్లు ఇవ్వడానికి ముందుకొచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాదాపు 9 లక్షల ఖర్చుతో కూడిన 60 మైక్ సెట్‌లను, యాంప్లిఫైర్స్, 13 లక్షల ఖర్చుతో జానిమాజ్ (ప్రేయర్ మ్యాట్స్)లను మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఎం.ఎస్.బేగ్, అబ్దుల్ రజాక్, మౌలానా హుస్సేన్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ ఖురేషి, తౌహిద్ అంజుమ్, నాదిర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలపై అశుద్ధ మీడియా దుష్ప్రచారం

- వాటి నిధులను దారి మళ్లించిన నీచమైన జగన్‌రెడ్డిదే
- సెల్ఫ్ ఫైనాన్స్ విధానంతో విద్యార్థులనూ దోచుకున్నారు
- నాడు ఏ తప్పూ చేయకుంటే విచారణకు సిద్ధమా?
- తిరువూరు ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల అరాచక పాలనలో జగన్‌రెడ్డి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మెడికల్ కాలేజీలపై దుష్ప్రచారం చేస్తున్నాడని ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల సందర్భంగా... ఈ వంద రోజుల్లో గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని, ఆర్థిక నష్టాన్ని, గాడి తప్పిన వ్యవసలను సరిచేసుకుంటూ మళ్లీ రాష్ట్రానికి పూర్వవైభవం తెచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వంపై జగన్‌రెడ్డి పత్రిక, మీడియా విషప్రచారం మొదలుపెట్టిందన్నారు. గత రెండురోజులుగా అశుద్ధ మీడియా మెడికల్ కాలేజీల గురించి గతంలో వారు చేసిన తప్పులను దాచిపెట్టి, వాటిని సరిదిద్దే పని మొదలుపెట్టిన ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి తన పర్యటనలు, సభల్లో మీ పిల్లలను ఇంజనీరింగ్, డాక్టర్లు చదివించండి... ఎన్ని లక్షల ఫీజులైనా నేను చెల్లిస్తానంటూ గొంతు చించుకుని అరిచాడు. మరి అధికారంలోకి వచ్చి సీఎం పదవిలో కూర్చున్నాక వైద్య విద్యను మరిచాడని ధ్వజమెత్తారు. తన హయాంలో 17మెడికల్ కాలేజీలు తెచ్చానని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి.. వాస్తవానికి పూర్తిస్థాయిలో అనుమతులు వచ్చి నిర్మాణాలు, అడ్మిషన్లలో చెప్పుకో విధంగా కనిపించింది కేవలం ఐదు కాలేజీల్లో మాత్రమేనని చెప్పారు. మరి ఈ ఫేక్ జగన్ రెడ్డి ఎప్పుడు చెప్పినా 17 అనే పాట పాడతాడని ధ్వజమెత్తారు. ఆయన జీవితంలో కనిపించే నిజం ఏమిటంటే తాను నిరంతరం అబద్ధాలు చెబుతూనే.. ఎదుటి వారు అబద్ధాలు చెబు తున్నారని రోజూ చెప్పడమేనని వ్యాఖ్యానించారు.

## సెల్ఫ్ ఫైనాన్స్ విధానంతో దోచుకున్నది వాస్తవం కాదా?

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లను మెరిట్ కోటాలో లేదా కన్వీనర్ కోటాలో భర్తీ చేసే విధానాన్ని ఆపేసి మూడు కేటగిరీలను సృష్టించింది జగన్‌రెడ్డి కాదా? ఏ, బీ, సీ అనే మూడు కేటగిరీలను సృష్టించి సెల్ఫ్ ఫైనాన్స్‌లో కోర్సులను ప్రారంభించి ఆ విధానానికి నాంది పలికింది జగన్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు పిల్లల తల్లిదండ్రులను రెచ్చగొట్టి మీ పిల్లలను ఏమి చదివించాలన్నా నేను లక్షలాది రూపాయల ఫీజులు కడతాను అని బీరాలు పలికి ముఖ్యమంత్రి అయ్యాక తల్లిదండ్రుల రక్తాన్ని శ్రమగా మార్చి సంపాదించిన డబ్బులను కూడా ఎంబీబీఎస్ సీట్ల విషయంలో తెచ్చిన సెల్ఫ్ ఫైనాన్స్ విధానంతో జలగలా పీల్చుకున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు.

## ప్రైవేటుపరం చేస్తామని చంద్రబాబు చెప్పలేదు

మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేటుపరం చేస్తున్నాడని జగన్‌రెడ్డి, భారతి మీడియా విషప్రచారం చేస్తున్నారని.. వాస్తవానికి ప్రైవేటుపరం చేస్తామని కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చెప్పలేదని తెలిపారు. చంద్రబాబు ఈ 3నెలల్లో కొత్తగా వచ్చే మెడికల్ కాలేజీలను ఎలా నిర్వహించాలనే చర్చ వచ్చినప్పుడు గుజరాత్ మోడల్‌ను అధ్యయనం చేయండి అని మాత్రమే చెప్పారని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ కొత్త మెడికల్ కాలేజీలను నిర్వహించాలని, గుజరాత్ మోడల్‌ను మాత్రమే అధ్యయనం చేయమని మాత్రమే చెప్పారు. ఒకవేళ ఈ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం గురించి కూడా మాట్లాడాలనుకుంటే భారతదేశంలో 1981 ముందు కంట్రోల్ ఎకానమీ ఉండేది. అభివృద్ధి చెందుతున్న భారతదేశం 100 కోట్లకు పైగా జనాభా ఉన్న దేశంలో పేదరిక నిర్మూలన జరగాలన్నా, ఉపాధి అవకాశాలు కావాలన్నా పెట్టుబడులు రావాలి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడులను మన ఆర్థికాభివృద్ధి కోసం మన దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఉపయోగించాలన్న ఒక లక్ష్యంతో 1991లో పి.వి.నరసింహారావు.మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో ఆర్థిక సంస్కరణలను ప్రారంభించి లిబరైజేషన్, మోడరైజేషన్, గ్లోబలైజేషన్ ప్రారంభించారు. 1990లో అప్పటి అధికారంలో ఉన్న ముఖ్య మంత్రులు సమీకరణ ఆర్థికాభివృద్ధి అంటే ఏమిటో అర్థం చేసుకునే పరిస్థితిలో కూడా లేరు. కానీ మన ముఖ్యమంత్రి చంద్రబాబు తన విజనరీతో ఆర్థిక సంస్కరణలను అమలు చేసి లక్షలాది కోట్ల రూపాయలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని కోటి 25లక్షలు జనాభా ఉన్న హైదరాబాద్‌కు పంచడం ఒక చరిత్ర. అందువల్లే ఈరోజు ప్రపంచం మొత్తం దానివైపు చూస్తుంది.అంటే చంద్రబాబు పబ్లిక్, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మౌలిక స్వరూపాన్నే మార్చారు. ప్రభుత్వ వనరులు తక్కువగా ఉన్న ఏపీలో నాణ్యమైన విద్యా సౌకర్యాలను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్థలను రాష్ట్రం విడి పోయిన తర్వాత చంద్రబాబు 2014-19 మధ్య తీసుకువచ్చారు. అమరావతి రాజధానిలో వీఐటీ, ఎస్ఆర్ఎంకు కొన్ని వేల మంది విద్యార్థులు రాజధానికి వచ్చారని గుర్తుచేశారు.



## ఐదేళ్లలో మెడికల్ కాలేజీలను చేసింది శూన్యం

గుజరాత్ మోడల్ అంటే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కాలేజీలను నిర్వహించాలి. కానీ జగన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో డబ్బా కొట్టుకుంటున్న 17 మెడికల్ కాలేజీల గురించి ఏమిచేశాడో గణాంకాలను చూస్తే అర్థమవుతుంది. ఐదేళ్ల కాలంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి ఖర్చు ఎంతవుతుందని చెప్పారంటే రూ.8,480కోట్లు అవుతుందని అంచనా..మరిఆ డబ్బులో రూ.3,672కోట్లను నాబార్డు రుణంగా ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రూ.972 కోట్లు రుణంగా ఇచ్చింది. దానికి తోడు మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఆరోగ్య శ్రీ నిధులను కూడా 17 కాలేజీల పేరు చెప్పి దారి మళ్ళించారు. 2019లో జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి నెల నుంచి ఈ కాలేజీల గురించి మేము ఏమీ అడగలేదు. పరిపాలనపై అవగాహన రావాలని వదిలేశాం. తర్వాత నాలుగేళ్లలో తానేదో నిర్మించినట్లు టీడీపీపై విషప్రచారం చేస్తున్నాడు. తాను కాలేజీల విషయమై చేసింది కేవలం 25శాతమే. దాదాపు 6 వేల కోట్లు దగ్గర పెట్టుకుని కేవలం రూ.2,125 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మండిపడ్డారు.

## డబ్బులు ఉంచుకుని పనులు చేయలేదు

చిత్తశుద్ధి ఉంటే డబ్బులు ఉంచుకుని మెడికల్ కాలేజీల పనులు ఎందుకు పనిచే యలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు కేవలం 16శాతం మాత్రమే చెల్లించారు. మిగతాది మేము చెల్లించబోతున్నామని వివరించారు. 2023-24 విద్యా సంవత్సరంలో విజయనగరం మెడికల్ కాలేజీ, రాజమండ్రి మెడికల్ కాలేజీ, ఏలూరు, పిడుగురాళ్ల, మచిలీ పట్నం కాలేజీల్లో అడ్మిషన్ల అనుమతి ఉందన్నారు.

ఈ మెడికల్ కాలేజీల గురించి నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను అడిగినప్పుడు మిగతా కాలేజీల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తికాలేదు. భవనాలు పూర్తికాలేదు. సిబ్బందిని నియ మించలేదు. పాడేరు, పులివెందులలో అలాగే మిగతా మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల గురించి రాష్ట్రప్రభుత్వం అడిగినపుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని అండర్ టేకింగ్‌కు ఇవ్వాలని అడిగింది. ఇన్ని వాస్తవాలను ముందు పెట్టుకుని కూటమి ప్రభుత్వం మీద విషప్రచారం మొదలుపెట్టారని ధ్వజమెత్తారు. మీరు తప్పు చేయకుంటే వాటిపై విచారణ కోరితే వాస్తవాలు బయటకు వస్తాయని తెలిపారు.

# నిందితులు ఎంతటివారైనా చట్టపరంగా శిక్షిస్తాం

- ముంబై నటి జెత్వానీకి ధైర్యం చెప్పిన హోంమంత్రి అనిత
- కుటుంబంతో సహా హోం మంత్రిని కలిసిన జెత్వానీ
- కుక్కల విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరిన నటి
- కేసు ముగిసే వరకూ విజయవాడలో భద్రత కల్పించాలంటూ వినతి





అమరావతి (చైతన్యరథం): ముంబై నటి కాదంబరీ జెత్వానీ కేసులో ఎంతటివారున్నా చట్టపరంగా శిక్షపడేలా చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సచివాలయంలోని హోంమంత్రి ఛాంబర్‌లో కుటుంబ సభ్యులతో గురువారం తనను కలిసిన జెత్వానీకి హోంమంత్రి అనిత ధైర్యం చెప్పారు. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకున్న విషయాన్ని హోం మంత్రి గుర్తు చేశారు. అందుకు ప్రభుత్వానికి, హోం మంత్రికి జెత్వానీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై కుక్కల విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని హోంమంత్రిని నటి జెత్వానీ కోరారు. కేసు ముగిసేవరకూ విజయవాడలో ఉన్నప్పుడు తనకు భద్రత కల్పించాలని హోంమంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన హోంమంత్రి భద్రత విషయంలో భయపడాల్సిన అవసరంలేదని, లోతైన విచారణ చేసి నిందితులకు శిక్ష పడే వరకూ ప్రభుత్వం ఆమెకు అండగా ఉంటుందన్నారు. కొత్త ప్రభుత్వం స్పందించిన తీరు వల్లే ధైర్యంగా తమ బాధను గొంతు విప్పి చెప్పుకోగలిగామని హోంమంత్రితో జెత్వానీ తండ్రి అన్నారు. కేసు నమోదైన అనంతరం తన వ్యక్తిత్వ హననానికి పాల్పడిన పత్రిక, ఛానల్‌ల గురించి హోంమంత్రికి జెత్వానీ భావోద్వేగంతో వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా ఇంకా స్వేచ్ఛ రాలేదనడానికి నీ పరిస్థితి మరో ఉదాహరణ అంటూ హోంమంత్రి అనిత.. జెత్వానీని ఓదార్చారు.

**జెత్వానీ ఫోన్లు ఓపెన్ చేసే యత్నం**

హోంమంత్రి అనితతో భేటీ అనంతరం తన న్యాయవాదితో కలిసి జెత్వానీ మీడియాతో మాట్లాడారు. హోంమంత్రి అనితతో తన కష్టాలు చెప్పుకున్నానని జెత్వానీ వెల్లడించారు. గతంలో పోలీసులు తనతో వ్యవహరించిన తీరును వివరించానని, కేసు విచారణ వేగవంతం చేయాలని కోరానని తెలిపారు.

ఈ సందర్భంగా జెత్వానీ న్యాయవాది మాట్లాడుతూ, దేశంలో ఒకేసారి ముగ్గురు ఐపీఎస్ అధికారులు సస్పెండ్ అవడం జాతీయ స్థాయిలో సంచలనం కలిగించిందని, అది ఈ కేసు తీవ్రతకు నిదర్శనం అని వివరించారు. జెత్వానీ నుంచి తీసుకున్న ఐఫోన్లను కోర్టులో సమర్పించకుండా, ఆ ఫోన్లలోని డేటాను తెరిచే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అవి ఐఫోన్లు కాబట్టి, వాటిలో అత్యంత భద్రతా ప్రమాణాలు ఉంటాయి కాబట్టి సరిపోయిందని, మామూలు ఫోన్లు అయ్యుంటే ఈ పాటికి ఓపెన్ చేసి ఉండేవాళ్లని తెలిపారు. ఐఫోన్లను తెరవడానికి ప్రయత్నించినప్పుడు జెత్వానీకి రెండు సార్లు అలర్ట్ మెసేజ్‌లు వచ్చాయని, వాటిని సాక్ష్యాలుగా చూపిస్తామని పేర్కొన్నారు. జెత్వానీ సోదరుడిపై జారీ చేసిన లుకౌట్ నోటీసులు వెనక్కి తీసుకున్నారని, ఆమెపై పెట్టిన అక్రమ కేసును కూడా వెనక్కి తీసుకుంటే బాగుంటుందని అన్నారు. ఈ కేసులో ఉన్న పెద్దలు ఎవరన్నది మీడియా ద్వారా ఇప్పటికే బయటికి వచ్చిందని, కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందన్నది కూడా మీడియా ద్వారా తేటతెల్లమైందని జెత్వానీ న్యాయవాది వివరించారు. ముంబయిలో కేసును మూసివేయడం కోసమే ఈ తతంగం అంతా జరిగిందన్నది అందరికీ తెలిసిన విషయమేనన్నారు.

# ట్రెండ్‌కు తగ్గట్టు నేతన్నలకు శిక్షణ





- మంత్రి సవిత వెల్లడి
- మంత్రి లోకేష్ ఏర్పాటు చేసిన మంగళగిరి వీవర్ శాలతో వందలాది మందికి లబ్ధి
- చేనేతల అభివృద్ధికి కట్టుబడిన సీఎం చంద్రబాబు
- త్వరలో చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్లు
- ఎన్డీయే ప్రభుత్వంలో చేనేతలకు పూర్వ వైభవం

అమరావతి(చైతన్యరథం): చేనేత కార్మికులకు నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్ సవిత తెలిపారు. గురువారం ఆమె మంగళగిరి ఆటోనగర్‌లో ఉన్న వీవర్ శాలను సందర్శించారు. మగ్గాల ఏర్పాటు, స్టోర్ రూమ్, క్వాలిటీ కంట్రోల్ రూమ్, సేల్స్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. 20 స్టాండ్ లూమ్స్, జాక్ మిషన్ల పనితీరును తిలకించారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్ శాల ఎంతో మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు స్వయం ఉపాధి కల్పిస్తోందన్నారు. వందలాది కుటుంబాలు వీవర్ శాల ద్వారా ఉపాధి పొందుతున్నాయని, ఇది ఎంతో ఆనందకర విషయమన్నారు. వీవర్ శాలలో పనిచేస్తూనే, ఇళ్ల దగ్గర సొంతంగానూ మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. చేనేతలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. నేతన్నల అభ్యున్నతికి 2014-19 మధ్య అమలు చేసిన పథకాలన్నిం టినీ తిరిగి అమలు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల తయారీలో ట్రెండ్‌కు తగ్గట్లు కొత్త డిజైన్లపై శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉత్పత్తయిన దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. రాబోయే దసరా పండగను దృష్టిలో పెట్టుకుని చేనేత వస్త్రాల అమ్మకాల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలతో పాటు హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చేనేత కార్మికుల నష్టాలపై నివేదికలు తెప్పించామని, నష్టపరిహారం కూడా అందజేస్తామని వెల్లడించారు. పూర్తిగా ఇల్లు మునిగిపోయిన చేనేత కార్మికులకు రూ.25 వేల నష్టపరిహారంతో నూలు కోసం అదనంగా రూ.5 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు. అన్ని విధాలా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**మంత్రి లోకేష్‌పై చేనేత కార్మికుల ప్రశంసలు**

అంతకుముందు మంత్రి సవిత...వీవర్ శాలలో పనిచేస్తున్న మహిళలు, కార్మికులతో ముచ్చటించారు. తమకు రోజుకు రూ.500ల వరకు గిట్టుబాటు అవుతోందని, ఇదే కాకుండా ఇంటి దగ్గర కూడా సొంతంగా పనిచేస్తూ ఆర్థికంగా బలోపేతమవుతున్నామని మహిళలు తెలిపారు. మంత్రి లోకేష్ సౌజన్యంతో తమకు జాక్ కుట్టు మిషన్లు పంపిణీ చేశారన్నారు. ఆర్డర్లు కూడా తెప్పించి ఇస్తున్నారని, దీనివల్ల తాము ఆర్థికంగా బలోపేతమవుతున్నామని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, టీడీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కారంపూడి అంకమ్మరావు, నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

**మాచవరం వీవర్స్ సర్వీస్ సెంటర్ సందర్శన**

అంతకుముందు మంత్రి సవిత ...విజయవాడ నగరంలోని మాచవరం వీవర్స్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించారు. ఆ కేంద్ర డీడీ అనిల్ సాహు ...వీవర్ సెంటర్లో చేపడుతున్న కార్యక్రమాల వివరా లను మంత్రికి వివరించారు. సెంటర్లో శిక్షణ పొందుతున్న విద్యా ర్థులు, చేనేత కార్మికులతో మంత్రి మాట్లాడారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, గడిచిన వైసీపీ పాలనలో చేనేతలు అన్ని రకాలుగా నష్టపోయారన్నారు.సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేప ట్టిన నాటినుంచి చేనేతలకు స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. మారు తున్న కాలానుగుణంగా చేనేత కార్మికులకు వస్త్రాల తయారీలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కొత్త డిజైన్ల తయారీలో శిక్షణ ఇవ్వడంతో పాటు రంగుల అద్దకంపైనా నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. కేవలం శిక్షణతోనే సరిపెట్టకుండా తయారైన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. వీవర్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆరు వేల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. 5,302 నూతన డిజైన్లను రూపొందించి సర్వీస్ సెంటర్‌లో శిక్షణ అందజే స్తున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 375 శిక్షణా తరగతులు నిర్వహించనున్నామని, వాటి ద్వారా బ్యాచ్ కు 20 మంది శిక్షణ ఇవ్వనున్నామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, వీవర్స్ సర్వీసు సెంటర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు

- సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడిన కేంద్రం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజల సంక్షేమానికి, దేశ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, దేశంలో మౌలిక సదుపాయాల కోసం 3 లక్షల కోట్ల రూపాయిలు కేంద్రం కేటాయించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గురువారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయు ల సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా మీడియాతో ఎంపీ దగ్గుబాటి పురం దేశ్వరి మాట్లాడుతూ ఎన్డీయే పాలనకు ముందు ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత దేశం నేడు 5వ స్థానానికి వచ్చిందని, రాబోయే ఐదేళ్లలో 3వ స్థానానికి చేరుకుంటుంద న్నారు. గ్రామసడక్ యోజన 4వ దశలో భాగంగా 25 వేల గ్రామాల అనుసంధానానికి కేంద్రం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రూ.50,600 కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం,8కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పోలవరం ప్రాజెక్ట్‌కు రూ. 12,500 కోట్లు మంజూరు చేసింది.. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు భరించడానికి కేంద్రం సిద్ధమయిందన్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు సమకూర్చేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని కచ్చి తంగా లాభాల్లోకి తీసుకువ స్తామని కేంద్ర మంత్రితో పాటు ముఖ్యమంత్రి కూడా స్పష్టం చేశారన్నారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటును గత ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. త్వరలోనే రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందన్నా రు. రాజమండ్రి రైల్వేస్టేషన్ ఆధునీకరణకు రు.280 కోట్లతో డీపీఆర్ కేంద్రానికి పంపించామని, పుష్కరాల నాటికి స్టేషన్ తూర్పు వైపు కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాజమండ్రి నుండి ఢిల్లీ, అయోధ్య, జైపూర్‌కి విమానాలు నడపడానికి కేంద్రమంత్రికి ప్రతిపాదించామన్నారు. రాజమండ్రి విమానాశ్రయ నూతన టెర్మినల్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం, దేశంలో అభివృద్ధి సాధిస్తామన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ నిధులు గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని, మంచి ప్యాకేజీతో వరద బాధితులను రాష్ట్రం ప్రభుత్వం ఆదుకుందని పురందేశ్వరి తెలిపారు.

# 'నిగమ' సేవలు భేష్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు ఆరు వస్తువులతో కూడిన కిట్లను అందజేసిన నిగమ ఫౌండేషన్ సేవలను రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత కొనియాడారు. నగరంలోని భవానీ ఘాట్ స్వాతి సెంటర్‌లో వరద బాధితులకు నిగమ ఫౌండేషన్ అందించిన కిట్లను గురువారం మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు పది రోజుల పాటు రేయింబవళ్ళు కష్టపడి విజయవాడ వరద బాధితులను ఆదుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు స్ఫూర్తితో పలు స్వచ్ఛంద సంస్థలు కూడా వరద బాధితులకు అండగా నిలిచాయన్నారు. అనంతపురానికి చెందిన నిగమ ఫౌండేషన్ ఒకోక్కటీ రూ.650 విలువ చేసే కిట్లను 1200 కుటుంబాలకు అందజేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఒక్కో కిట్‌లో స్టీల్ ప్లేట్, బౌల్, దుప్పటి, టవల్..ఇలా ఆరు రకాల వస్తువులు ఉన్నాయన్నారు. రూ.5 లక్షల విలువైన కిట్లను వరద బాధితులకు అందజేసిన నిగమ ఫౌండేషన్ నిర్వాహకుడు సమీర్ కుమార్‌ను మంత్రి సవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# వందల కోట్ల ప్రజాధనాన్ని సాక్షికి దోచిపెట్టిన జగన్ రెడ్డి

- గత ఐదేళ్లు పాలనే లేదు, ప్రచారార్భాటాలు, దోపిడీలకు నిలయం
- వాలంటీర్లకు జగన్ నమ్మక ద్రోహం
- మంత్రి డోలా విమర్శలు



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో ప్రజాపాలనే లేదు.. ప్రచారం కోసం జగన్ రెడ్డి వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తన సొంత పత్రిక సాక్షికి దోచిపెట్టాడని మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనంతా దోపిడీలకు, ప్రచార ఆర్భాటాలకు నిలయంగా సాగిందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి డోలా గురువారం మీడియాతో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పుట్టలోంచి పాములు బయటకు వచ్చినట్టుగా ఒక్కొక్కటిగా గతంలో చేసిన పాపాలు బయటికి వస్తున్నాయని మంత్రి డోలా అన్నారు.

**వాలంటీర్లకు నమ్మకద్రోహం**

గతంలో జగన్‌ను నమ్ముకుని గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన చాలా మంది యువత వాలంటీర్ ఉద్యోగాల్లో చేరారు. లక్షలాది ఉద్యోగాలు కల్పించానని అప్పట్లో జగన్ ఫేక్ ప్రచారం చేసుకున్నాడు. వాలంటీర్ల ఉద్యోగాలను జగన్ సీఎంగా కాలంలోను 2023 ఆగస్టు నుంచి రెన్యువల్ చేయలేదు. అంటే సాంకేతికంగా వారు ఉద్యోగాల్లో లేరు. వారిని జగన్ నట్టేట ముంచాడు. వారి వేతనాల గురించి బుధవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో ప్రస్తావిస్తే ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఫేక్ ముఖ్యమంత్రి జగన్ ఫేక్ ప్రచారాలు, ఫేక్ ఆరోపణలకు, ఫేక్ పరిపాలనకు ఇది ప్రత్యక్ష నిదర్శనం. సలహాదారుల పదవీకాలం ముగుస్తోందని వారిని రెన్యువల్ చేసుకున్న జగన్ రెడ్డి.. 2,50,000 వేల మంది వాలంటీర్లకు మాత్రం ద్రోహం చేశాడు. మోసపు మాటలతో రాజీనామా డ్రామాలు ఆడించి ఎన్నికల ముందు వరకు వారిని మభ్యపెట్టాడు. తిరిగి అధికారంలోకి వస్తే వాలంటీర్లకు మంచి చేస్తానంటూ మోసపూరిత మాటలు చెప్పి, తప్పుడు ప్రచారం చేశాడు. జగన్ రెడ్డి ప్రభుత్వ ఖజానాకు కన్నాలేసే సలహాదారులను నియమిస్తే.. మేము ఇరిగేషన్ గేట్ల నిర్మాణానికి సలహాలిచ్చే కన్నయ్యనాయుడు లాంటి నిపుణులను నియమించాం. ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర గేటు కొట్టుకుపోతే వరద ఉన్న సమయంలోనే తిరిగి గేట్లు ఏర్పాటు చేసి నీళ్లు నిలబెట్టుకోగలిగాం. ఇది తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధి. మరి జగన్ హయాంలో అన్నమయ్య డ్యాం కొట్టుకు పోతే అలాగే వదిలేశాడు. గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోతే ఏమీ చేయలేక చేతులెత్తేసిన అసమర్థుడు జగన్. ఈ పనులన్నీ చేయడానికి ప్రభుత్వం దగ్గర డబ్బుల్లేవు కానీ, జగన్ సొంత సాక్షి పత్రికకు మాత్రం డబ్బులు దోచిపెట్టుకున్నాడు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల చేత రూ. 205 కోట్ల ప్రభుత్వ సొమ్ము సాక్షి పత్రిక కొనుగోలుకు ఖర్చు పెట్టించాడు. ఇక సాక్షి పత్రికలో ప్రచార ప్రకటనల కోసం రూ.440 కోట్లు ఇచ్చుకుని, మిగతా అన్ని పత్రికలకు కలిపి రూ.400 కోట్ల ఇచ్చారంటే జగన్ పక్షపాత ధోరణి బయటపడుతోంది. ఏదేమైనా ఆ విధంగా సాక్షి పత్రికకు రూ.651 కోట్లు ప్రజాధనాన్ని దోచిపెట్టింది వాస్తవం కాదా అని మంత్రి డోలా ప్రశ్నించారు.

ప్రమాణం ఎందుకు..విచారణ కోరండి

తిరుమలలో లడ్డూల తయారీలో అధికారులు చెప్పిన వాస్తవాలపైనే ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. దీనిపై చాలా కాలం టీటీడీ చైర్మన్‌గా ఉన్న జగన్ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేద్దాం అంటున్నాడు. లడ్డూల నాణ్యత విషయంలో సీఐడీ, సీబీఐ విచారణ కోరితే బాగుంటుంది కానీ. ప్రమాణం చేద్దామనటమేమిటి? జగన్ హయాంలో టీటీడీలో ఎన్నో దారుణాలు జరిగాయి. వాటిపై సమగ్ర విచారణ చేపడుతున్నాం. ఇప్పటికైనా బురద రాజకీయం మానుకోవాలి. వరదలపై తప్పుడు ప్రచారం మానడంలేదు. వరద బాధితులకు సాయం చేయకుండా పనికిమాలిన విమర్శలు చేస్తున్నారు. జగన్‌రెడ్డి కోటి రూపాయలు విరాళం అన్నాడు. ఎవరికిచ్చాడో, ఏమి చేశాడో తెలియదు. దోపిడీ తప్ప మరేదీ తెలియని వైసీపీ నేతలు అనుచిత విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. వాటినన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్ళుతున్నాం. జగన్ హయాంలో సలహాదారు దగ్గర నుంచి అటెండర్ వరకు సొంత మనుషులనే నియమించుకున్నారు. ఈ విషయమై వివరాలు సేకరిస్తున్నాం. దీనిపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# అమరావతిపై విషం కక్కుతున్న జగన్

- అధికారం పోవటంతో మతిభ్రమించి పిచ్చి ప్రేలాపనలు
- ఎంత వరద వచ్చినా చుక్కనీరు తాకని సురక్షిత ప్రాంతం అమరావతి
- పెట్టుబడులు వస్తుంటే జగన్‌కు కడుపు మంట
- వైసీపీ నేతలకు రాష్ట్ర భవిష్యత్తు పట్టదు
- సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): అధికారం పోవడంతో జగన్‌రెడ్డికి మతిభ్రమించి ఏపీ రాజధాని అమరావతిపై విషం కక్కుతున్నాడని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి అత్యంత సురక్షితమైన ప్రాంతం అన్నారు. కృష్ణానదికి ఆనుకుని ఉన్న అమరావతి ప్రాంతం నదికి రికార్డుస్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా చెక్కు చెదరలేదు, చుక్క నీరు నిలవలేదన్నారు. వర్షం వల్ల అమరావతిలోని పల్లపు ప్రాంతాల్లో నిలిచిన నీరు తప్ప, ఎలాంటి వరద అమరావతిని తాకలేకపోయింది. చంద్రబాబు పాలనలో అమరావతికి పెట్టుబడులు భారీగా వస్తుండడంతో, వాటిని ఆపేందుకు జగన్ కుట్రపూరిత చర్యలకు దిగుతున్నాడు. ఇది చాలా సిగ్గు చేటంటూ జగన్ వైఖరిని సోమిరెడ్డి తీవ్రంగా ఖండించారు.

**ఏపీకి పెట్టుబడులు వస్తే జగన్‌కు కడుపుమంట**

చంద్రబాబుపాలనలో ఏపీ రాజధాని అమరావతికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. దీన్ని చూసి జగన్మోహన్ రెడ్డికి కడుపు మంట మొదలైంది. తన పాలనలో ఏపీకి ఒక్క పెట్టుబడి కూడా రాలేదు. జగన్ అధికారంలో ఉండగా అమరావతి నుండే పరిపాలన చేసి, నేడు దాన్ని కూల్చాలని చూస్తున్నాడు.చంద్రబాబు విజనరీ పాలనను చూసి నేడు అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆస్ట్రేలియా, యూఏఈ, సహా పలు దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. రూ.250 కోట్లతో XLRI (Xavier School of Management) సంస్థ ఏర్పాటు కానుంది. SRM యూనివర్సిటీలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయబోతున్నారు. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు బీసీఐ ( బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ) ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. రూ.300 కోట్లతో HPCL, NTPC, ONGC, Indian Bank, SBI వంటి ప్రఖ్యాత సంస్థలు ఇక్కడ తమ యూనిట్లు మొదలుపెట్టేందుకు ముందుకు వచ్చాయి. AI Hub రూ.150 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉంది. ఇలాంటి సందర్భంలో తెలుగువాడిగా పుట్టిన ప్రతివాడు ఏపీ ప్రజల భవిష్యత్తు బాగు పడుతుందని సంతోషించాలి. కానీ జగన్ మాత్రం అసూయతో బాధపడు తూ రాజధానిపై విషం కక్కుతున్నాడని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



**మహానగరాలే మునిగిపోయాయి**

సముద్ర మట్టానికి అమరావతి 35మీటర్ల ఎత్తులో ఉంది. హైదరాబాద్ సముద్ర మట్టానికి 536మీటర్ల ఎత్తులో ఉంది.హైదరాబాద్‌లో చెప్పుకోదగిన నదులు లేవు,మంచి డ్రైనేజీ వ్యవస్థ ఉంది. గచ్చిబౌలి, మాదాపూర్‌లో కురిసిన వర్షం నీరు మూసీనది ద్వారా కృష్ణానదిలోకి వెళ్లిపోతుంది. హైదరాబాద్ డ్రైనేజీ నిర్మాణ వ్యవస్థకు 100 సంవత్సరాల చరిత్ర ఉంది. కానీ భారీ వర్షాలు వస్తే హైదరాబాద్ మునిగిపోతుంది. చెన్నై సముద్ర మట్టానికి 7 మీటర్ల ఎత్తులో ఉంది. సముద్రం పొంగినప్పుడు డ్రైనేజీ సిస్టం స్థంభించిపోతుంది. చెన్నైలో అడయార్, కోవం నదులు చాలా చిన్నవి. మూమూలు వర్షాలు వచ్చినా అవి పొంగిపోతాయి. చెన్నైలో మంచి డ్రైనేజీ వ్యవస్థ ఉంది, కానీ భారీ వర్షాలు వస్తే చెన్నై మొత్తం జలదిగ్బంధం అవుతుంది. 2015లో చెన్నైలో వరదలు వస్తే 40లక్షల మంది ఇబ్బందులు పడ్డారు, 250మంది చనిపోయారు. ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి పెద్దపెద్ద నగరాలు వరదల సమయంలో అతలాకుతలం అయిన ఘటనలు మనం గతంలో చాలా చూశాం. కర్నూలు సముద్ర మట్టానికి 274 మీటర్ల ఎత్తులో ఉంటుంది. తుంగభద్ర నుండి వరద 2009లో వస్తే కర్నూలు కకావికలం అయ్యింది. కానీ నేడు అమరావతి మాత్రం రికార్డు స్థాయి వరద, వర్షం వచ్చినా భద్రంగా ఉంది. రాజధాని ప్రాంతంలో హైకోర్టు, సచివాలయం వంటి వాటిలో కార్యకలాపాలు అన్నీ యథావిధిగా జరిగాయి. చంద్రబాబు విజన్‌కు అమరావతి ఒక నిదర్శనం అని సోమిరెడ్డి అన్నారు.

**అమరావతి నాశనమే వైసీపీ ధ్యేయం**

ఏపీ రాజధాని అమరావతిని నాశనం చేయడమే వైసీపీ ధ్యేయంగా పెట్టుకుంది. కృష్ణానదికి గతంలో ఎన్నడూ రాని విధంగా వరద వస్తే దాన్ని కారణంగా చూపించి, రాజధానిని నాశనం చేయాలని చూడడం జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు నిదర్శనం. అమరావతిని ఆధునిక నగరంగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆలోచనలు ఫలించాలని కోరుకోవాలి కానీ, నాశనం కావాలని కోరుకోవడం ఏంటి? అమరావతి గురించి నోరెత్తే నైతిక హక్కు జగన్‌కు లేదు. జగన్ అధికారంలో ఉండగా ఎక్కడి నుండి పరిపాలన సాగించాడు. విశాఖ నుండి చేశాడా? అమరావతి నుండే పాలించాడు కదా అని సోమిరెడ్డి గుర్తు చేశారు.

**ఇరిగేషన్ శాఖ నిర్వీర్యం**

జగన్మోహన్ రెడ్డికి నీటిపారుదలశాఖ(ఇరిగేషన్)పై కనీస అవగాహన లేదు. టీఎంసీ, క్యూసెక్కులకు తేడా తెలియని అసమర్థుడు జగన్. ముఖ్యమంత్రిగా జగన్ తన అసమర్థ ఐదేళ్ల పాలనలో నీటిపారుదల శాఖను పడుకోబెట్టాడు. కనీసం కాలువల్లో పూడిక తీసిన పరిస్థితులు కూడా లేవు. 10వేల క్యూసెక్కుల కెపాసిటీ కలిగిన ఏలేరు రిజర్వాయంను రూ.292 కోట్లతో ఆధునీకరించి, 70వేల క్యూసెక్కులను సామర్థ్యం పెంచేందుకు గతంలో చంద్రబాబు డిజైన్ చేస్తే ఆ పనులను జగన్మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళ్లలేదు. కానీ నేడు జగన్ ఏలేరు ముంపు ప్రాంతానికి వెళ్లి గతంలో ఆధునీకరణ పనులు 14వేల క్యూసెక్కులకే చేపట్టారని మాట్లాడి తన అసమర్ధతను నిరూపించాడు. నీటిపారుదల శాఖపై కనీస అవగాహన లేని జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లు రాష్ట్రాన్ని ముంచాడు. జగన్ పాలనలో నీటిపారుదలశాఖ మంత్రి రోడ్లపై డ్యాన్సులు వేయడం తప్ప చేసిందేమీ లేదని సోమిరెడ్డి విమర్శించారు.

**కాకాణి ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి**

మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాపాల చిట్టాను రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు త్వరగా విప్పాలి. గత ఐదేళ్లలో కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లాను అడ్డగోలుగా దోచుకున్నాడు. నెల్లూరు జిల్లాలో కాకాణి చరిత్ర కేజీఎఫ్-3 అవుతుంది. కాకాణి దోపిడీలను నిలదీశానని నా పైకి హిజ్రాలను పంపిన ఓ కోర్టు దొంగ కాకాణి. గత ఐదేళ్లలో కాకాణి గోవర్ధన్ రెడ్డి 68 ఎకరాల్లో వరదాపురం మైన్ దోచుకున్నాడు. ఈ దోపిడీకి సంబంధించి 14 హిటాచీలు, 30 డంపర్లు, బ్లాస్టింగ్ ట్రక్కులను నేను రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్నాను. గూడూరు నియోజకవర్గంలో సిలికా, వెంకటగిరి నియోజకవర్గంలో క్వార్ట్జ్ మైనింగ్‌లో కాకాణి వేల కోట్లు అడ్డగోలుగా దోచుకున్నాడు. ఇలాంటి వ్యక్తి కూడా సీఎం చంద్రబాబు గురించి తప్పుడు కూతలు కూస్తున్నాడు. చంద్రబాబు గురించి మాట్లాడే ముందు కాకాణి ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరిస్తున్నాను. రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా లేని వైసీపీ నాయకులు సీఎం చంద్రబాబు గురించి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నేతలు నీతిమాలిన రాజకీయాలకు పాల్పడుతున్నారు. మేం ప్రతిపక్షంలో ఉండగా గతంలో ఎన్నడూ ఇలా చేయలేదని సోమిరెడ్డి అన్నారు.

# వైసీపీ మునిగే పడవ.. భవిష్యత్ లేదు!

- పార్టీ వీడనున్న కీలక నేతలు
- జనసేన వైపు పలువురి చూపు
- పవన్‌తో బాలినేని, సామినేని భేటీ
- అదే దారిలో మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు



అమరావతి(చైతన్యరథం): మునిగే పడవ వైసీపీలో ఉంటే తాము కూడా మునిగిపోవటం ఖాయమనే అభిప్రాయంతో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సహా పలువురు కీలక నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు. ఈ క్రమంలో ఇద్దరు నేతలు గురువారం జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో భేటీ కావటం ప్రాధాన్యత సంతరించుకుంది. వైసీపీకి రాజీనామా చేసిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను కలిశారు. త్వరలోనే ఒంగోలులో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి పెద్దసంఖ్యలో అనుచరులతో పాటు పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్నట్లు బాలినేని తెలిపారు. ఇలా ఉంటే వైసీపీకి చెందిన మరో మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా జనసేనాని పవన్ కళ్యాణ్‌ను కలిశారు. త్వరలోనే ఆయన కూడా జనసేనలో చేరనున్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఒకే రోజు ఇద్దరు వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు వరుస భేటీలు జరపటం కలకలం రేపింది. వీరిద్దరే కాకుండా ఆ పార్టీ నుంచి పలువురు కీలక నేతలు జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీరుపై ఆ పార్టీ నేతలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఎన్నికల్లో దారుణ పరాజయం తరువాత కూడా జగన్ తీరు మారటం లేదని ఆ పార్టీ నేతలు అంటున్నారు. వైసీపీకి ఇక భవిష్యత్ లేదనే నిర్ణయానికి వచ్చిన పలువురు నేతలు బయటకు వచ్చి తమ దారి తాము చూసుకోవాలనుకుంటున్నారు. బాలినేని, ఉదయభానుతో పాటు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలార్ రోశయ్య, దర్శి మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేన నాయకత్వంతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

**జగనవి ఒంటెద్దు పోకడలు: బాలినేని**

అడిగిన వెంటనే పార్టీలోకి ఆహ్వానించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పవన్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పవన్ ఆదేశాల మేరకు పనిచేస్తా. అందరినీ కలుపుకొని జనసేన అభివృద్ధికి కృషిచేస్తా. జగన్‌ను బ్లాక్ మెయిల్ చేసినట్టు కొన్ని యూట్యూబ్ ఛానళ్లు ప్రచారం చేస్తున్నాయి. గతంలో నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా వైసీపీని వీడలేదు. జగన్‌ను నమ్మి ఆస్తులు పోగొట్టుకున్నా. ఎన్నికల ముందే పలు అంశాలు చెప్పామని అయినప్పటికీ ఒంటెద్దు పోకడలతో జగన్ వ్యవహరించారని స్పష్టం చేశారు. సమావేశాల్లో జగన్ ఎప్పుడూ నా గురించి మంచిగా మాట్లాడలేదు. నాతో పరిచయం లేకపోయినా పవన్ నా గురించి మంచిగా మాట్లాడారు. నాకు పదవులు ముఖ్యం కాదు.. గౌరవం కావాలి. స్వచ్ఛందంగా జనసేనలో చేరుతున్నా.. పదవులు ఆశించలేదని బాలినేని తెలిపారు.

**ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు: సామినేని**

ఉమ్మడి కృష్ణాజిల్లాలో జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరుగాంచిన మాజీ విప్, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా జనసేన అధినేత పవన్‌ను కలవడం కలకలం సృష్టించింది. పవన్‌తో భేటీ అనంతరం ఉదయభాను మీడియాతో మాట్లాడుతూ వైసీపీలో పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. నా మనసుకు కష్టం కలిగినందునే పార్టీ వీడాను. జగన్‌ను అనేకసార్లు కలిసి పరిస్థితి చెప్పినా పట్టించుకోలేదు. పరిణామాలు చూస్తే వైసీపీకి భవిష్యత్తు కనిపించట్లేదు. మా భవిష్యత్తు చూసుకోవాలనే బయటకు వచ్చాం. పవన్‌ను కలిసి అన్ని విషయాలు చర్చించానని ఉదయభాను తెలిపారు.

## నేటి నుంచి 25 వరకు 'ప్రజావేదిక'లో వినతులు స్వీకరించే టీడీపీ నేతలు వీరే




అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న "ప్రజా వేదిక" కార్యక్రమంలో ఈ నెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రజల నుండి వినతులు స్వీకరించే నేతల వివరాలను కేంద్ర కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు వెల్లడించారు. వీరు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలతో పాటు టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటారు. టీడీపీ శ్రేణులు, ప్రజలు ఈ విషయం గమనించాలని అశోక్‌బాబు కోరారు.

**ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొనే నాయకులు:**

20.09.2024 - నెట్టెం రఘురాం (పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు), కె.ఎస్.జవహర్ (జాతీయ ప్రధాన కార్యదర్శి)

21.09.2024- నూకసాని బాలాజి (పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు), షేక్ అబ్దుల్ అజీజ్ (పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు)

23.09.2024- జీవీ.రెడ్డి (జాతీయ అధికార ప్రతినిధి), వైకుంఠం ప్రభాకర్ చౌదరి (జాతీయ ప్రధాన కార్యదర్శి)

24.09.2024- గునపాటి దీపక్ రెడ్డి (టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి), మంతెన రామరాజు (పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు)

25.09.2024- కొనకళ్ల నారాయణ (పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు) కొమ్మలపాటి శ్రీధర్ (పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు)

## నందిగం రిమాండ్ 3 వరకు పొడిగింపు

**- హత్యకేసులో పీటీ వారెంట్ దాఖలు చేసిన పోలీసులు**

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో ఈ నెల 5న అరెస్టయిన వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు వచ్చే నెల 3 తేదీ వరకు రిమాండ్ పొడిగించారు. నందిగం సురేష్ రిమాండ్ గురువారం ముగియడంతో పోలీసులు ఆయనను మంగళగిరిలోని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. కేసును పరిశీలించిన న్యాయమూర్తి సురేష్‌బాబు వచ్చే నెల 3 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రిమాండ్ పొడిగించడంతో పోలీసులు నందిగం సురేష్‌ను గుంటూరు జిల్లా జైలుకి తరలించారు.

మరోవైపు 2021లో తుళ్లూరు మండలం వెలగపూడిలో మహిళ హత్య కేసులో నందిగం సురేష్ పేరును పోలీసులు నిందితుల జాబితాలో చేర్చారు. ఈ కేసులో సురేష్ ను అరెస్ట్ చేసేందుకు మంగళగిరి న్యాయస్థానంలో పీటీ వారెంట్ దాఖలు చేశారు. అయితే, దీనిని పరిశీలించిన మంగళగిరి న్యాయమూర్తి, పూర్తి వివరాలతో వారెంట్ దాఖలు చేయాలని సూచించారు.

## ఏడు జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.6585 కోట్లు

- మంజూరుకు కేంద్రం ఆమోదం
- నవంబర్ నుంచి రోడ్లపై గుంతలు పూడ్చే పనులు
- మంత్రి బీసీ జనార్ధన రెడ్డి వెల్లడి




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో 384 కి.మీ మేర ఏడు జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.6,585 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖల మంత్రి బీసీ జనార్ధన రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రధాన మంత్రి కార్యాలయం అధికారులు, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో పలు మార్లు సంప్రదింపులు జరపడం వల్లే ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్రానికి నిధులు కేటాయించార న్నారు. ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి, సీఎం చంద్రబాబుకి మంత్రి జనార్ధనరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ భారతమాల కార్యక్రమం కింద గతంలో రాష్ట్రానికి మంజూరు చేసిన ఈ ఏడు ప్రాజెక్టులు పలు కారణాల వల్ల ఆగిపోయాయన్నారు. అయితే వీటిని మళ్లీ పునరుద్ధరించి సంబంధిత నిధులు రాష్ట్రానికి మంజూరు చేయించాలనే లక్ష్యంతో బుధవారం తాను స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కార్యాలయంతో చేసిన సంప్రదింపులు ఫలప్రదం అయ్యాయన్నారు. ఫలితంగా స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ ఆ ఏడు ప్రాజెక్టులను భారతమాల పథకం నుంచి తొలగించి నేషనల్ హైవేస్ ఆర్డినరీ ప్రోగ్రామ్ (ఎన్‌హెచ్‌ఓ)లో చేర్చి ఆమోదం తెలిపిందన్నారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించడం వల్ల రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు మరో ముందడుగు పడినట్లయిందన్నారు. నేషనల్ హైవేస్ ఆర్డినరీ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్రానికి మంజూరు చేసిన ఆ ఏడు ప్రాజెక్టుల వివరాలను ఆయన తెలియజేశారు.

1) కొండమోడు నుంచి పేరేచర్ల వరకు 49.9 కి.మీ
2) సంగమేశ్వరం నుంచి నల్లకాలువ, వెలుగోడు నంద్యాల జిల్లా వరకు 62.5 కి.మీ
3) నంద్యాల నుంచి కర్నూలు/ కడప బోర్డర్ సెక్షన్ వరకు 62 కి.మీ
4) వేంపల్లి నుంచి చాగలమర్రి సెక్షన్ వరకు 78.95 కి.మీ
5) గోరంట్ల నుంచి హిందుపూర్ సెక్షన్ వరకు 33.58 కి.మీ
6) ముద్దనూరు నుంచి బి. కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కి.మీ
7) పెందుర్తి నుంచి బొడ్డవర సెక్షన్ వరకు 40.55 కి.మీ

అదే విధంగా ప్రతి ఏడాది సిఆర్‌ఐఎఫ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.350 కోట్లు మంజూరు చేస్తుందని, ఆ నిధులను రూ.500 కోట్లకు పెంచాలంటూ తాము చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రానికి రూ.500 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖకు చెందిన 31 రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించి, త్వరలోనే దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మంత్రి జనార్ధనరెడ్డి తెలిపారు.

**రహదారులపై గుంతలన్నీ పూడుస్తాం**

గత ప్రభుత్వం రహదారుల నిర్వహణపై అశ్రద్ధ చూపడం వల్ల రాష్ట్రంలో పలు రహదారులు అధ్వాన్నంగా మారాయని, వాటిని ఇప్పుడు పునరుద్ధరించాలంటే రెండు రెట్లు మేర అధికంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రహదారులపై గుంతలను పూడ్చేందుకు ప్రస్తుతం తమ ప్రభుత్వం రూ.290 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో నవంబరు నుండి రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టి గుంతలు లేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా ఈ మధ్య కాలంలో సంభవించిన వరదల వల్ల చాలా రహదారులు దెబ్బతిన్నాయని, వాటి పునరుద్ధరణకు రూ.186 కోట్ల మంజూరు చేస్తూ త్వరలో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**పీపీపీ విధానం అధ్యయనానికి గుజరాత్**

గుజరాత్, అస్సామ్‌తో పాటు పలు రాష్ట్రాల్లో రహదారుల నిర్వహణకు పీపీపీ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఆ విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా అమలు పర్చాలనే లక్ష్యంతో ఈ నెల 23, 24 తేదీల్లో తనతో పాటు అధికారుల బృందం గుజరాత్ వెళు తున్నట్లు మంత్రి తెలిపారు. అధ్యయనం తరువాత బృందం నివేదికను రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పిస్తుందని మంత్రి జనార్ధనరెడ్డి తెలిపారు.

## మాజీ మంత్రి రజని అవినీతి దందా

**- హోంమంత్రికి బాధితుల ఫిర్యాదు**



అమరావతి(చైతన్యరథం): మాజీ మంత్రి విడదల రజినిపై హోం మంత్రి అనితకు స్టోన్‌క్రషర్ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. విడుదల రజిని అక్రమాలకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు చేయగా విచారణకు హోంమంత్రి ఆదేశించారు. మాజీ మంత్రి విడుదల రజిని, అప్పటి విజిలెన్స్ ఎస్పీ జాషువా, రజినీ పిఏ గోపి కలిసి 2.50 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు పల్నాడు జిల్లా యడ్లపాడు లోని బాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యం ఫిర్యాదులో పేర్కొంది. తమకు న్యాయం చేయాలని ఫిర్యాదుదారులు హోం మంత్రిని కోరారు.

చైతన్యరథం

# ఎన్టీఆర్ బాటలోనే ఈ ప్రభుత్వం పేదల ఆకలి తీరుస్తోంది

*ధర్మవరంలో రెండు అన్న క్యాంటీన్లు ప్రారంభం - కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్, శ్రీరామ్, మధుసూదన్*



ధర్మవరం (చైతన్యరథం): పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూసి వేయడం వల్ల జగన్ రెడ్డికి వచ్చిన లాభం ఏంటో.. అవి కొనసాగడం వలన జగన్ కు వచ్చిన నష్టం ఏంటో తెలియని పరిస్థితి అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని అలాగే ఎల్సీ సర్కిల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ని గురువారం మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, జనసేన నేత మధుసూదన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. అన్న క్యాంటీన్లలో మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్ స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఈ క్యాంటీన్ ప్రారంభించడం వలన ఎంతో మంది పేదలకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. 2014 నుంచి 2019 సమయంలో చాలామంది పట్టణ ప్రాంతాల్లోని పేదలకు అన్న క్యాంటీన్లు ఆకలి తీర్చాయన్నారు. అలాంటి వాటిని జగన్‌రెడ్డి అక్కసుతో మూసి వేయించారని... అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లను మూసి వేయించినా.. దాతల సహకారంతో చాలా రోజులపాటు వీటిని నడిపామని గుర్తు చేశారు. ఈరోజు అధికారికంగా ఈ క్యాంటీన్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో పరిటాల సునీత సివిల్ సప్లైస్ మంత్రిగా ఉన్న సమయంలో అన్న క్యాంటీన్లు ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అప్పట్లో తమిళనాడుకు వెళ్లి అక్కడ అన్న క్యాంటీన్లను పరిశీలించారన్నారు. ఇప్పుడు అన్న క్యాంటీన్లు ప్రారంభించడం వల్ల ఎంతో మంది సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మరోవైపు పేదల ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ మానవత్వాన్ని, గొప్పతనాన్ని తెలియజేసే విధంగా పవన్ కళ్యాణ్ ఈ ప్రతిపాదన తీసుకొచ్చారని శ్రీరామ్ అన్నారు. రాయలసీమ ప్రాంత వాసులు తెల్లన్నం తిన్నది ఒక ఎన్టీఆర్ వల్లనేనని ఆయన గుర్తు చేశారు. నేటి నుంచి క్యాంటీన్లలో ఎంతో మంది పేదలు ఆకలి తీరనుందని అన్నారు. మరోవైపు జనసేన నేత మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ... గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకిగా ఉన్న జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లను మూసివేయించారని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ చొరవతో డొక్కా సీతమ్మ పేరుతో క్యాంటీన్లు ప్రారంభమవుతున్నాయని ఆయన అన్నారు.

# అందరి సమిష్టి కృషితోనే విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం

**పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి**

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



మైలవరం (చైతన్యరథం): అందరి సమిష్టి కృషితోనే ప్రకృతి విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో మహాత్మాగాంధీ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ మహేంద్రనగర్ వారి సౌజన్యంతో 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆయన గురువారం దుస్తులను, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ... వరదల సమయంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి మహాత్మాగాంధీ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ తరపున దుస్తులు, నిత్యావసర వస్తువులను వితరణ గావించిన కమర్షియల్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులను అభినందించారు. ఎప్పుడూ...ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా, వరదల వల్ల నష్టపోయిన బాధితులు, అన్నదాతల కుటుంబాలను కూడా ఆదుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. వరదల్లో పూర్తిగా నష్టపోయిన ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం ప్రకటించారని వెల్లడించారు. గతంలో ఎన్నడూ చూడని విపత్తును ఎదుర్కొన్నామన్నారు.



*విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ డ్వాక్రా సంఘాల మహిళలు సేకరించిన మొత్తాన్ని గురువారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారన్నారు. వారు సేకరించిన మొత్తం రూ.60వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్ రూపంలో అందజేశారు.*

# కాంగ్రెస్ పార్టీలో వైసీపీ విలీనం ఖాయం

*కీలక వ్యాఖ్యలు చేసిన వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు*



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర చరిత్రలోనే చెరగని సంక్షేమ సంతకం చేస్తున్న కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనతో విపక్ష వైసీపీ దిక్కుతోచని స్థితిలో పడిందని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో వారి విలీనం ఉంటుందని వినుకొండ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా సాగుతున్న ప్రజాకర్షక పాలన తో ఇక వారికి పుట్టగతులు ఉండవనే వైసీపీ నేతలంతా పక్క పార్టీల వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ నేతలు తమ సొంతగూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకోగా, వాళ్లంద రికంటే ముందుగా జగన్ కూడా అదే పనిలో విలీన రాయబారాల్లో బిజీబిజీగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో పార్టీ ఓడిపోయిన దగ్గర నునంచి బెంగళూరులో అదే పనిగా పెట్టుకున్నట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. ఈ నెల 20వ తేదీతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి వందరోజుల సందర్భంగా గురువారం ఈమేరకు గుంటూరులోని తన నివాసంలో మీడియాతో మాట్లా డారు ఎమ్మెల్యే జీవీ. ఎన్డీయే కూటమి 100 రోజుల పాలన అద్భుతంగా ఉందని ప్రజలు శభాష్ అంటుంటే జగన్, వైకాపా నేతలు జీర్ణించుకోలేక అవస్థ పడు తున్నారని చురకలు వేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రభుత్వం మాది అని ప్రజలంతా అనుకునేలా తమ ప్రభుత్వం 100 రోజుల పాలన సాగిందన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటునే రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయే జూన్-14వ తేదీన చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందని, మాటిచ్చిన సంక్షేమాన్ని రెండింతలుగా అందించడంలో కూటమి చరిత్ర సృష్టిస్తోందన్నారు. ప్రజల కోసం పాలన బ్రహ్మాండంగా ఉందని, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోంద న్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను వెయ్యి రూపాయలు పెంచారని, మొదటి నెలలోనే 3 నెలల బకాయిలు కలిపి ఇచ్చారని, ప్రతినెలా 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4 వేల పింఛన్ ఇస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షలమందికి ఏకకాలంలో పంపిణీ చేస్తున్నారన్నారు. అది చూసిన తర్వాత కూటమి గెలిచి, చంద్రబాబు సీఎం అయితే సంక్షేమం ఆగిపోతుందని ప్రచారం చేసిన వారంతా నాలుక కరుచు కుంటున్నారని చురకలు వేశారు. మరీ ముఖ్యంగా వైకాపాలో వణుకు తారాస్థాయికి చేరిందన్నా రు జీవీ. రామలక్ష్మణులాగా సమన్వయంతో పనిచేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దెబ్బతో వైకాపా మొత్తం తట్టాబుట్టా సర్దుకునే పనిలో పడిందన్నారు. ఈ సూపర్ హిట్టు జోడి పాలన, ఇటు రాజకీయంలోనూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. వైసీపీ నాయకులు ఏం చేయాలో అర్థంగాని పరిస్థితిలో తలోదారి వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో కీలక నేతగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి తర్వాత ఆ పార్టీ పతనం మరింత వేగం పుంజుకోవడం ఖాయమన్నారు. బాలినేని బాటలోనే ఇంకా చాలామంది నాయకులు ఎవరి దారి వారు చూసుకుంటున్నారని, వైసీపీకి మనుగడ లేదని, అక్కడ ఉంటే ఉనికికే ప్రమాదమని వాళ్లంతా ఒక నిర్ణయానికి వచ్చేశారన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరాలనే ఉద్దేశంతో బెంగళూరులో కూర్చొని మంతనాలు జరుపుతున్నారని వెల్లడించారు.



# బీసీల బాంధవుడు చంద్రన్నే

- ఆది నుండి బీసీలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీ మాత్రమే
- ఆడంబరాలు, హడావుడి తప్ప జగన్ రెడ్డి బీసీలకు చేసిందేమీలేదు
- బీసీలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ కేబినెట్ నిర్ణయం హర్షణీయం
- కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు చిత్రపటానికి బీసీ సెల్ నేతల పాలాభిషేకం

విజయవాడ (చైతన్యరథం): బీసీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేబినెట్ తీర్మానం చేయడమే ప్రత్యక్ష నిదర్శనమని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. ఈ మేరకు విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి చిత్రపటానికి బీసీ సెల్, ఫెడరేషన్ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ... రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్ ఇచ్చి, బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీది, స్వర్గీయ ఎన్టీఆర్‌ది మాత్రమే. తర్వాత చంద్రబాబు బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 34శాతానికి పెంచారు. ఇప్పుడు ఏకంగా చట్టసభల్లోనే 33 శాతం సీట్లు బీసీలకు కేటాయించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం, తీర్మానాన్ని కేంద్రానికి పంపడం అభినందనీయం అన్నారు.తీర్మానానికి ఎన్డీయే పక్షాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించటం శుభపరిణామం అన్నారు. బీసీలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఏకపక్షంగా తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీలను ఉద్ధరించానని హడావుడి చేయడం తప్ప జగన్ రెడ్డి చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. బీసీలకు చెందిన లక్షన్నర కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన జగన్ రెడ్డి బీసీలకు ఏదో చేసేశానని చెప్పుకోవడాన్ని మించిన ద్రోహం ఇంకేమీ ఉండదు. వందకు పైగా బీసీ పథకాలు రద్దు చేసి, బీసీల నిధులు దారి మళ్లించి, కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి బీసీల పాలిట రాక్షసుడికన్నా ఎక్కువ అన్నారు. అలాంటి జగన్ రెడ్డిని బీసీలే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై కూడా ప్రత్యేకంగా చంద్రబాబు సమీక్షించడం శుభపరిణామం. ఎన్నికల హామీల్లో భాగంగా బీసీ రక్షణ చట్టం గురించి ప్రస్తావించడం, దాన్ని అమలు చేయాలని కోరడంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ స్టడీ సర్కిల్, బీసీ భవన నిర్మాణం, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలివ్వడం పట్ల బీసీ వర్గాల్లో ఆనందం ఉరకలేస్తోందన్నారు. బీసీల పాలిట కూటమి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు ఇది ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. అదే సమయంలో మద్యం పాలసీలో గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్లు కేటాయించడం కూడా ఆయా వర్గాల అభ్యున్నతికి అండగా నిలిచే అవకాశం ఉందన్నారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించిన విధానం బీసీల చరిత్రలో మరచిపోలేనిదిగా నిలిచిపోతుందన్నారు. కృష్ణా నదికి వరదలొచ్చి, బుడ మేరు కాలువ నీట మునిగి వేలాది మంది నిరాశ్రయులైన సమయంలో.. చంద్రబాబు నాయుడు చొరవను జిల్లా ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు.నష్టపోయినప్రతి కుటుంబానికి పరిహారం అందించాలని ప్రక టించడం వారి జీవితాల్లో వెలుగులు నింపినట్లే. వరద సమయంలోపది రోజులు బస్సులోనే ఉంటూ.. ఆహారం, నిత్యావసరాలు, మందులు సహా ఇతర సరుకుల పంపిణీలో ఆయన తపనను జిల్లా ప్రజానీకమంతా కళ్లారా చూసిందన్నారు. ఇలాంటి నాయకుడిని గతంలో ఓడించుకున్నామా అని బాధ పడుతోందన్నారు.అదే సమయంలో బేడమేరు వరదకు శాశ్వత పరి ష్కారం చూపేలా చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదే చేస్తే.. జిల్లా చరిత్రలో చంద్రబాబు పేరు సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంద న్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు మేలు చేసేలా మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీసీల విషయంలో కేబినెట్ తీసుకున్న నిర్ణయాలకు రాష్ట్రంలోని ప్రతి బీసీ కూడా నియోజకవర్గ స్థాయిలో పాలాభిషేకాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## పేదలకు మంచి వసతులతో కూడిన గృహాలను మంజూరు చేయండి

**గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ఎమ్మెల్యే గళ్లా మాధవి విజ్ఞప్తి**



గుంటూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో వెనుకబడిన మేదర, రజకుల, పీకల వాగు కట్ట మీద నివసిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథిని ఎమ్మెల్యే గళ్లా మాధవి విజ్ఞప్తి చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పేదలకు మంచి వసతులతో గృహాలను మంజూరు చేయాలని, పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె కోరారు. గురువారం గుంటూరు పర్యటనకు వచ్చిన మంత్రి పార్థసారథి... స్థానిక ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆహ్వానం మేరకు మంత్రి తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి నియోజకవర్గంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎమ్మెల్యే మాధవి తీసుకుని వెళ్లారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నియోజకవర్గంలో అనేక డివిజన్లో పర్యటించినప్పుడు అనేక మంది పేదలు తమకు ఉండటానికి ఇళ్ళు లేవని ఆవేదన వ్యక్తం చేశారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా సీతమ్మ కాలనీలో 43 చెంచు కుటుంబాలు, వెంకటరమణ కాలనీలో మేదర, రజక కుటుంబాలు 15 వరకు ఉన్నాయని వీరికి సొంత గృహాలు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. నల్లచెరువు 18 నుండి 25 లైన్లు, నంబూరు సుభాని కాలనీలో సుమారు 110 మేదర కుటుంబాలు చుట్టుగుంట మరియు పీకలవాగు పరిసరాలలో 60 కుటుంబాలకు సొంత గృహాలు లేవు. కొన్ని కుటుంబాలు పీకల వాగు కట్టమీద, డ్రైనేజీ కాలువల మీద ఇళ్ళు నిర్మించుకొని ఉంటున్నారు. దీని వలన వర్షాకాలంలో వీరి ఇల్లు ముంపునకు గురై, రోగాలు ప్రబలి అనారోగ్యానికి గురై, మహిళలు, పిల్లలు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వీరందరికీ అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు నిర్మించి ఇవ్వాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి ఇచ్చిన ప్రతిపాదనలకు మంత్రి కొలుసు పార్థసారథి సానుకూలంగా స్పందించారు.

# శ్రీవారి నెయ్యిని కల్తీ చేయడం దుర్మార్గం

**- తిరుమలను వైసీపీ నాయకులు భ్రష్టుపట్టించారు**

**- ఆవేదన వ్యక్తం చేసిన తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జి. నరసింహయాదవ్**




తిరుపతి : శ్రీవారి నెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వును కల్తీ చేయడం దారుణమని తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జి. నరసింహయాదవ్ అన్నారు. కమిషన్ల కోసం ప్రసాదాల నాణ్యతను తగ్గించారని మండిపడ్డారు. 30% కమిషన్ల కోసం టీటీడీ ఖజానాను లూటీ చేశారని వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, బి.కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు శ్రీవారి నెయ్యి సరఫరా టెండర్లలో అవినీతికి పాల్పడ్డారని అన్నారు. టీటీడీలో ఇంకా వైసీపీ వాసన పోలేదని, అక్రమాలకు పాల్పడిన ఎవరిని వదిలేదన్నారు. సిఎం హోదాలో జగన్మోహన్‌రెడ్డి ఒకసారైనా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చారా? అని ప్రశ్నించారు. టీటీడీ చైర్మన్ హోదాలో కరుణాకర్‌రెడ్డి భారీ ఎత్తున నిధులను పక్కదారి పట్టించారని, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలు కమిషన్లకు కక్కుర్తిపడి ప్రసాదాల్లో నాణ్యత తగ్గించారని ధ్వజమెత్తారు. కరుణాకర్ రెడ్డి తన కుమారుడ్ని ఎమ్మెల్యే చేయాలని టీటీడీ నిధులను ఇష్టారాజ్యంగా పక్కదారి పట్టించారని, జగన్మోహన్ రెడ్డి బంధువులను టీటీడీలో చైర్మన్‌లుగా నియమించి నిధులను దోపిడి చేశారని అన్నారు. పింక్ డైమండ్ పేరుతో శ్రీవారిని రాజకీయాలు కోసం వాడుకున్న చరిత్ర వైసీపీదేనన్న ఆయన... తిరుపతి కార్పోరేషన్, టౌన్ బ్యాంక్, తిరుపతి లోకసభ ఉప ఎన్నికల్లో కరుణాకర్ రెడ్డి నియంతగా వ్యవహరించారని నిప్పులు చెరిగారు.

# వంద రోజుల్లోనే అన్ని వర్గాలకు దగ్గరయ్యాం

**- నెల్లూరులో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**




నెల్లూరు (చైతన్యరథం): వంద రోజులు పూర్తికాకముందే.. అన్ని వర్గాల ప్రజలకు దగ్గరయ్యామని.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. దీపావళి నుంచి మహిళలకు గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లలో తీసుకురాలేని సంస్కరణలను.. చంద్రబాబు కేవలం 100 రోజుల్లోనే తీసుకొచ్చారంటూ ఆయన వ్యాఖ్యానించారు. విపత్తులు ఉప్పెనలా.. రాష్ట్రం మీద పడితే.. చంద్రబాబునాయుడు సమర్థవంతంగా వాటిని ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. గురువారం నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు... చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ అని.. మరోసారి నిరూపించుకున్నారు అంటూ ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డికి దోచుకోవడం దాచుకోవడం మాత్రమే తెలుసని... చంద్రబాబుకు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే తెలుసునన్నారు. గత ఐదేళ్లలో కల్తీ మద్యం తాగి వేలమంది చనిపోయారని కోటంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలే కల్తీ మద్యాన్ని అమ్మి.. ఆ డబ్బును జగన్మోహన్‌రెడ్డి ఖజానాకు పంపేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. కల్తీ మద్యాన్ని పక్కనపెట్టి నాణ్యమైన మద్యాన్ని అమ్మేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అందించడంతో పాటు.. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా ఒకటో తేదీ కల్లా జీతం పడేలా చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక పేరుతో వైసీపీ నేతలు కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలో అవినీతి లేకుండా.. అక్రమాలకు తావు లేకుండా తక్కువ ధరకే ఇసుకను నిరుపేదలకు అందజేస్తున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి దెబ్బతీశారని.. అన్యమతస్తులకు చైర్మన్ పదవి కట్టబెట్టారంటూ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కల్తీ నూనెతో తిరుమల లడ్డుని తయారు చేశారన్న చంద్రబాబు వ్యాఖ్యలు అక్షరాల నిజం అంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. అలాంటి జగన్మోహన్ రెడ్డిని, అతని కుటుంబ సభ్యులను వెంకటేశ్వర స్వామి క్షమించడని సంచలన వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ హామీలను అన్నిటినీ అమలు చేసి.. మరోసారి అధికారంలోకి వస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ కార్పొరేటర్ పిట్టి సత్యనాగేశ్వరరావు, మొయినుద్దీన్, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్, అంచూరి శ్రీనివాసులు నాయుడు, సుజన్, నాగేంద్ర,సుభాన్, గండవరం నాని సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో వైసీపీ విలీనం ఖాయం

**శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప**



శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం): రాష్ట్ర చరిత్రలోనే చెరగని సంక్షేమ సంతకం చేస్తున్న కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనతో విపక్ష వైసీపీ దిక్కుతోచని స్థితిలో పడిందని, కాంగ్రెస్ పార్టీలో వారి విలీనం ఖాయంగా కనిపిస్తుందంటూ తెలుగుదేశం పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా సాగుతున్న ప్రజాకర్షక పాలన తో ఇక వారికి పుట్టగతులు ఉండవనే వైసీపీ నేతలంతా పక్క పార్టీల వైపు చూస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ నేతలు తమ సొంతగూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకోగా, వాళ్లందరికంటే ముందుగా జగన్ కూడా అదే పనిలో విలీన రాయబారాల్లో బిజిబిజీగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో పార్టీ ఓడిపోయిన దగ్గర్నుంచి బెంగళూరులో అదే పనిగా పెట్టుకున్నట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. ఈ నెల 20వ తేదీతో రాష్ట్రం లో కూటమి ప్రభుత్వానికి వందరోజుల సందర్భంగా గురువారం ఈమేరకు తన కార్యాలయంలో మీడియా తో మాట్లాడారు వడ్డే అంజనప్ప. ఎన్డీయే కూటమి 100 రోజుల పాలన అద్భుతంగా ఉందని ప్రజలు శభాష్ అంటుంటే జగన్, వైసీపీ నేతలు జీర్ణించుకోలేక అవస్థ పడు తున్నారని చురకలు వేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రభుత్వం మాది అని ప్రజలంతా అనుకునేలా తమ ప్రభుత్వం 100 రోజుల పాలన సాగిందన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటు నే రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయే జూన్-14వ తేదీన చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందని, మాటిచ్చిన సంక్షేమాన్ని రెండింతలుగా అందించడంలో కూటమి చరిత్ర సృష్టిస్తోందన్నారు. ప్రజల కోసం పాలన బ్రహ్మాండంగా ఉందని, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను వెయ్యి రూపాయలు పెంచారని, మొదటి నెలలోనే 3 నెలల బకాయిలు కలిపి ఇచ్చారని, ప్రతినెలా 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4 వేల పింఛన్ ఇస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షలమందికి ఏకకాలంలో పంపిణీ చేస్తున్నారన్నారు. అది చూసిన తర్వాత కూటమి గెలిచి, చంద్రబాబు సీఎం అయితే సంక్షేమం ఆగిపోతుందని ప్రచారం చేసిన వారంతా నాలుక కరుచు కుంటున్నారని చురకలు వేశారు. మరీ ముఖ్యంగా వైసీపీలో వణుకు తారాస్థాయికి చేరిందన్నారు. రామలక్ష్మణులాగా సమన్వయంతో పనిచేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దెబ్బతో వైకాపా మొత్తం తట్టాబుట్టా సర్దుకునే పనిలో పడిందన్నారు. ఈ సూపర్ హిట్టు జోడి పాలన, ఇటు రాజకీయంలోనూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళు _న్నారన్నారు. వైసీపీ నాయకులు ఏం చేయాలో అర్థంగాని పరిస్థితిలో తలోదారి వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో కీలక నేతగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి తర్వాత ఆ పార్టీ పతనం మరింత వేగం పుంజుకోవడం ఖాయమన్నారు. బాలినేని బాటలోనే ఇంకా చాలామంది నాయకులు ఎవరి దారి వారు చూసుకుంటున్నారని, వైసీపీకి మనుగడ లేదని, అక్కడ ఉంటే ఉనికికే ప్రమాదమని వాళ్లంతా ఒక నిర్ణయానికి వచ్చేశారన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరాలనే ఉద్దేశంతో బెంగళూరులో కూర్చొని మంతనాలు జరుపుతున్నారని వెల్లడించారు. ఇలా స్వయంగా పార్టీ అధ్యక్షుడే దిక్కులేని పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో చేరాలని జగన్‌రెడ్డి చూస్తుంటే ఆ పార్టీ నాయకులు ఏ పార్టీలో చేరాలో తెలియక సందిగ్ధంలో పడిపోయారన్నారు. కొంతమంది బీజేపీలోకి, మరి కొంతమంది తెలుగుదేశంలోకి, జనసేన, ఇంకొంత మంది కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటు న్నారని తెలిపారు. ఇక భవిష్యత్తులో వైసీపీకి మనుగడ ఉండదన్నారు. భవిష్యత్తులో ఏపీని దేశానికే ఆదర్శంగా స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ఆశయంతో చంద్రబాబు, పవన్ కష్టపడి పని చేస్తున్నారని, రానున్న 15 సంవత్సరాల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందుతోందని చెప్పారు. దేశంలోనే ఏపీ ఒక ఆదర్శంగా నిలబడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆదుకున్న అశ్విన్: సెంచరీతో మెరుపులు



రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ దిశగా సాగుతోంది. గురువారం చెన్నై వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది.

144/6 పీకల్లోతు కష్టాల్లో ఉన్న భారత్‌ను రవిచంద్రన్ అశ్విన్(112 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సులతో 102 బ్యాటింగ్) ఫైటింగ్ సెంచరీతో గట్టెక్కించాడు. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 86 బ్యాటింగ్)తో కలిసి ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని అందించాడు.

టాప్-6 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 9 ఫోర్లతో 56), రిషభ్ పంత్(52 బంతుల్లో 6 ఫోర్లతో 39) మినహా అంతా విఫలమయ్యారు. రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6), కేఎల్ రాహుల్(16) తీవ్రంగా నిరాశపరిచారు. బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మహమూద్(4/58) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. నహిద్ రాణా, మెహ్‌దీ హసన్ మిరాజ్ తలో వికెట్ తీసారు.

తొలి రోజు ఆటలో తొలి సెషన్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన బంగ్లాదేశ్.. రెండో సెషన్ ఆరంభంలో కాస్త పై చేయిసాధించింది. కానీ అశ్విన్ ఎంట్రీతో భారత్‌దే పైచేయి అయ్యింది.

**రోహిత్, కోహ్లి విఫలం**

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహమూద్ నిప్పులు చెరగడంతో తొలి 10 ఓవర్లలోనే రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6)ల వికెట్లు కోల్పోయింది. 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ ఆదుకున్నారు. ఆచితూచి బ్యాటింగ్ చేసిన ఈ జోడీ తొలి సెషన్‌ను 88/3తో ముగించింది.

లంచ్ బ్రేక్ అనంతరం రిషభ్ పంత్(39) ఔటవ్వగా.. యశస్వి జైస్వాల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి పోరాడుతున్న అతన్ని నహిద్ రాణా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే కేఎల్ రాహుల్(16)ను హసన్ మీరాజ్ ఔట్ చేయడంతో 114 పరుగులకే భారత్ 6 వికెట్లు కోల్పోయింది. దాంతో టీమిండియా ఆలౌట్ అవుతుందని అంతా అనుకున్నారు.

**ఆదుకున్న అశ్విన్..**

కానీ ఈ పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన లోకల్ భాయ్ అశ్విన్ అటాకింగ్ బ్యాట్‌తో బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మరోవైపు జడేజా కూడా బ్యాట్‌కు పనిచెప్పడంతో బంగ్లా బౌలర్లు ఒత్తిడికి గురయ్యారు. క్విక్ సింగిల్స్‌తో పాటు వీలు చిక్కిన బంతిని ఈ జోడీ బౌండరీకి తరలించింది. దాంతో భారత్ 228/6 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది.

మూడో సెషన్‌లో భారత బ్యాటర్లు మరింత దూకుడుగా ఆడారు. అశ్విన్ 58 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జడేజా 73 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. అనంతరం ఇదే సమన్వయంతో బ్యాటింగ్ చేసిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. అశ్విన్ సెంచరీ పూర్తి చేసుకున్న కాసేపటికే అంపైర్లు తొలి రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు. తొలి రోజు ఆటలో బంగ్లాదేశ్ నిర్ధేత సమయానికి 10 ఓవర్లు తక్కువగా వేసింది. ఆ జట్టుపై ఐసీసీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ..!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా చెన్నై వేదికగా గురువారం ప్రారంభమైన తొలి మ్యాచ్‌తో రోహిత్ శర్మ సారథిగా అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత బంగ్లాదేశ్‌తో మూడు ఫార్మాట్లు ఆడిన రెండో భారత్ సారథిగా నిలిచాడు.

బంగ్లాదేశ్‌తో ఓ టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ సారథ్యం వహించడం ఇదే తొలిసారి. 2015లో బంగ్లాదేశ్‌తో ఆటగాడిగా తొలి టెస్ట్ మ్యాచ్ ఆడిన రోహిత్ శర్మ.. 2019లో రెండు టెస్టుల సిరీస్ ఆడాడు. గాయంతో 2017లో బంగ్లాదేశ్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. 2017-2021 వరకు విరాట్ కోహ్లీకి డిప్యూటీగా వ్యవహరించిన రోహిత్ శర్మ.. అతని గైర్హాజరీలో జట్టును నడిపించాడు.

2018లో నిదహాస్ ట్రోఫీ, ఆసియాకప్‌లకు కోహ్లి దూరంగా ఉండగా.. రోహిత్ టీమిండియాను నడిపించాడు. దినేశ్ కార్తీక్ సంచలన బ్యాటింగ్‌తో నిదహాస్ ట్రోఫీలో టీమిండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆఖరి బంతిని సిక్సర్‌గా తరలించి దినేశ్ కార్తీక్ చిరస్మరణీయ విజయాన్నందించాడు. 2018 ఆసియాకప్‌కు కోహ్లీ దూరంగా ఉండగా.. రోహిత్ సారథిగా వ్యవహరించాడు.

2022లో టీమిండియా పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు అందుకున్నప్పటికీ.. గాయంతో బంగ్లాదేశ్ పర్యటన 2022కు దూరమయ్యాడు. దాంతో అతని స్థానంలో కేఎల్ రాహుల్ జట్టును నడిపించాడు.

ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌పై రోహిత్ 6 వన్డేలతో పాటు ఏడు టీ20లు, ఒక టెస్ట్ మ్యాచ్‌కు సారథిగా వ్యవహరించాడు. ధోనీ మాత్రం 11 వన్డేలు, 5 టీ20లు, ఒక టెస్ట్‌కు కెప్టెన్సీ చేశాడు. విరాట్ కోహ్లీ, సౌరవ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్, కేఎల్ రాహుల్‌లు బంగ్లాదేశ్‌తో రెండు ఫార్మాట్లలోనే కెప్టెన్‌గా వ్యవహరించారు.

బంగ్లాదేశ్‌తో కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ ఒక్క టీ20 మ్యాచ్ ఆడలేదు. గంగూలీ, ద్రవిడ్, సెహ్వాగ్‌లు రెండు ఫార్మాట్స్‌లో మాత్రమే బంగ్లాదేశ్‌తో కెప్టెన్‌గా వ్యవహరించారు. రాహుల్ కూడా టీ20ల్లో కెప్టెన్‌గా బంగ్లాదేశ్‌తో ఆడలేదు.

***టాపార్డర్ విఫలం..***

చెన్నై వేదికగా జరుగుతున్న తాజా టెస్ట్‌లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. బంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహ్మూద్(4/35) ధాటికి భారత్ 144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. ఆదిలోనే 3 వికెట్లు కోల్పోయింది. రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6) వరుసగా పెవిలియన్ చేరడంతో 34 పరుగులకే భారత్ మూడు వికెట్లు కోల్పోయింది.

ఈ పరిస్థితుల్లో యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 9 ఫోర్లతో 56), రిషభ్ పంత్(52 బంతుల్లో 6 ఫోర్లతో 39) నాలుగో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. నిలకడగా ఆడుతున్న పంత్‌ను హసన్ మహ్మూద్ ఔట్ చేయడంతో కీలక భాగస్వామ్యానికి తెరపడింది. హాఫ్ సెంచరీ పూర్తయిన వెంటనే నహీద్ రాణా బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్ వెనుదిరగ్గా.. కేఎల్ రాహుల్(16)ను హసన్ మీరాజ్ ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన జడేజా(7 బ్యాటింగ్), అశ్విన్(21 బ్యాటింగ్) ఆచితూచి ఆడుతున్నారు.

## డేవిడ్ వార్నర్.. పుష్ప-2లో కీలక పాత్ర..?



ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న 'పుష్ప-2' కోసం తెలుగు ప్రేక్షకులే కాకుండా యావత్ ఇండియన్ ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను క్రియేటివ్ జీనియస్ సుకుమార్ ప్రెస్టీజియస్ మూవీగా తెరకెక్కిస్తుండగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి బాక్సాఫీస్ భరతం పట్టేందుకు సిద్ధమవుతున్నాడు.

ఈ సినిమా నుంచి చిన్న అప్డేట్ వచ్చినా అభిమానులు ఎంతో ఆసక్తిగా వీక్షిస్తున్నారు. ఇదిలా ఉంటే, ఇప్పుడు సోషల్ మీడియాలో అభిమానులు సైతం ఆశ్చర్యపోయే వార్త ఒకటి చక్కర్లు కొడుతోంది. 'పుష్ప-2' చిత్రం ఎంత గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కిస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను వరల్డ్ స్టాండర్డ్ కంటెంట్‌తో తీసుకొచ్చేందుకు ఆయన కష్టపడుతున్నారు. ఇందులో భాగంగా ఈ సినిమాలో పలు ఇంట్రెస్టింగ్ కేమియోలు కూడా ఉండబోతున్నాయని తెలుస్తోంది.

ఇందులో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా ఓ కేమియో పాత్రలో నటిస్తున్నాడనే వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంతేగాక, డేవిడ్ వార్నర్‌కి సంబంధించిన ఓ స్టిల్ కూడా నెట్టింట జోరుగా చక్కర్లు కొడుతోంది. దీంతో 'పుష్ప-2'పై అంచనాలు అమాంతం తారాస్థాయికి చేరిపోయాయి. ఇక డేవిడ్ వార్నర్ అల్లు అర్జున్ సినిమాలకు సంబంధించిన రీల్స్ చేసి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయిన సంగతి తెలిసిందే. మరి నిజంగానే 'పుష్ప-2'లో డేవిడ్ వార్నర్ కేమియో సర్‌ప్రైజ్ చేస్తే, "ఇదెక్కడి మాస్ వార్నర్ మావా" అని అభిమానులు అనడం ఖాయం. డిసెంబర్ 6న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్‌కి రెడీ అవుతోంది.

## జవాన్ రికార్డ్ బ్రేక్ చేసిన శ్రద్ధాకపూర్ స్త్రీ 2

బాలీవుడ్ యాక్టర్లు శ్రద్ధా కపూర్, రాజ్ కుమార్ రావు నటించిన సీక్వెల్ 'స్త్రీ 2'. అమర్ కౌశిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజైంది. స్త్రీ 2 ఇప్పటికే ఓపెనింగ్ డేన ఫైటర్, కల్కి 2898 ఏడీ (హిందీ) వసూళ్లను అధిగమించడంతోపాటు ఈ ఏడాది హిందీ సినిమాలో బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

హార్రర్ కామెడీ జోనర్ ప్రాజెక్ట్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. రెండో వారంలోనే రూ.400 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై ఈ ఏడాది అత్యధిక గ్రాస్ సాధించిన సినిమాగా నిలిచి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. తొలి రోజు నుంచే ఏదో రికార్డుతో వార్తల్లో నిలుస్తున్న స్త్రీ 2 ఏకంగా ఇండియా బాక్సాఫీస్ వద్ద హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన హిందీ సినిమాగా నిలిచింది.

స్త్రీ 2 ఇప్పటివరకు రూ.586 కోట్లు వసూళ్లు రాబట్టి.. షారుక్ ఖాన్ జవాన్ పేరు మీదున్న (రూ.582 కోట్లు) రికార్డ్‌ను బీట్ చేసింది. హార్రర్ కామెడీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఏ స్థాయిలో ఎంజాయ్ చేస్తున్నారో తాజా ఫిగర్ చెప్పకనే చెబుతోంది.. ట్రేడ్ అనలిస్టుల ప్రకారం జవాన్ 57 రోజుల్లో ఫై ఫిగర్‌ను చేరుకుంటే.. స్త్రీ 2 మాత్రం కేవలం 34



రోజుల్లో టాప్ గ్రాసింగ్ ఫిల్మ్‌గా నిలువడం విశేషం.

తక్కువ టైంలో స్త్రీ 2 రూ.600 కోట్ల క్లబ్‌లోకి ఎంటరయ్యే దిశగా ముందుకెళ్తూ.. కొత్తగా విడుదల కాబోయే స్టార్ యాక్టర్ల సినిమాలకు పెద్ద టాస్క్‌నే ముందుంచిందని తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు.

## రజినీకాంత్ స్టైల్ అదుర్స్.. నేడు వెట్టైయాన్ ఆడియో లాంచ్

తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ వెట్టైయాన్. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. ఫహద్ ఫాసిల్, మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రం అక్టోబర్ 10న థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేయనుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఈ సినిమా రెండో సింగిల్ సాంగ్ 'హంటర్ వంటార్'ను నేడు విడుదల కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ఎక్జయిట్‌మెంట్ ముందుంది.. వేట కోసం సిద్ధం అంటూ బ్లాక్ గాగుల్స్ పెట్టుకున్న రజినీకాంత్ ఆయుధాన్ని పట్టుకుని గూండాల భరతం పట్టినట్టుగా ఉన్న స్టైల్‌లో తలైవా జేబులో చేయి పెట్టుకొని సూపర్ స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్న లుక్ షేర్ చేయగా సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది.

మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన వెట్టైయాన్ టైటిల్ టీజర్ సినిమాపై సూపర్



బజ్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# పాక్ అజెండాను కశ్మీర్‌లో అమలు కానివ్వం: ప్రధాని మోదీ

కాట్రా: జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్- నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మ్యానిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాశ్మీర్లో పాకిస్థాన్ అజెండాను అమలు కానివ్వబోమన్నారు. రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో గురువారం ప్రధాని మోదీ కాట్రాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు.

భూమ్మీద ఏ శక్తీ ఆర్టికల్ 370ని తీసుకురాలేదు..

జమ్మూకశ్మీర్‌లోని మూడు పార్టీల (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు భాజపాకు ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని.. కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌పై ఎప్పుడూ ఆ పార్టీ వివక్ష చూపుతూనే ఉందని ఆరోపించారు. కాంగ్రెస్, ఎన్సీలు పాకిస్థాన్‌కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే.. తాము ఆనకట్టలు కట్టామన్నారు. కొన్నేళ్లుగా జమ్మూని కాంగ్రెస్, ఎన్సీ, పీడీపీ విస్మరిస్తే.. బహుళ రంగాల్లో అభివృద్ధి చేసామన్నారు. కాంగ్రెస్, ఎన్సీల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతు తెలిపారని.. ఆ పార్టీలు పాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ఫైర్ అయ్యారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత వేర్పాటువాదం, ఉగ్రవాదం క్షీణించాయని.. వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఈ భూమ్మీద ఏ శక్తీ ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురాలేదని స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని.. ఈ విషయాన్ని పార్లమెంటులోనే ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 21న ఢిల్లీ సీఎంగా ఆతిశీ ప్రమాణస్వీకారం



దేశ రాజధాని ఢిల్లీలో మరో రెండు రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా సెప్టెంబరు 21న ప్రమాణం చేయనున్నారు. ఈమేరకు పార్టీ గురువారం అధికారికంగా వెల్లడించింది. ఆమెతో పాటు పలువురు నేతలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపింది. ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవర్నీ నియమించే అవకాశాలు కన్పించట్లేదు.

మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని.. జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలంటూ ఆతిశీ.. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కోరారు. ఆయన అంగీకరించడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆప్ సిద్ధమైంది.

షీలా దీక్షిత్ (కాంగ్రెస్), సుష్మా స్వరాజ్ (భాజపా) తర్వాత ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా ఆతిశీ నిలవనున్నారు. ఢిల్లీలోని కల్కాజీ నియోజకవర్గానికి ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుత ఢిల్లీ ప్రభుత్వంలో ఆమె 14 శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అందులో ఆర్థిక, రెవెన్యూ, విద్య తదితర ముఖ్య శాఖలున్నాయి.

# ఆర్మీ థ్రిల్లింగ్ ఆపరేషన్

**మూడు రోజుల పాటు మంచులో చిక్కుకుపోయిన జవాన్, పోర్టర్‌ను కాపాడిన ఆర్మీ**



ఢిల్లీ: భారత్-చైనా సరిహద్దులో ఒక అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. పెట్రోలింగ్ చేస్తోన్న ఓ సైనికుడు మంచులో చిక్కుకున్న మూడురోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డారు. జవాన్లు నిర్వహించిన థ్రిల్లింగ్ ఆపరేషన్‌లో అతడిని రక్షించారు. జాతీయ మీడియా కథనం ప్రకారం.. బీహార్‌లోని బక్సర్‌కు చెందిన అనిల్ రామ్.. ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ బృందంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో చైనా సరిహద్దులోని మున్సియారీ-మిలామ్‌లో గస్తీ నిర్వహిస్తోన్న సమయంలో మంచు కారణంగా దారిమూసుకుపోయింది. అనిల్‌తో పాటు పోర్టర్ దేవేంద్రసింగ్ కూడా దానిలో చిక్కుకుపోయారు. ఆ గజగజవణికే చలిలో ఒక గుహలో తలదాచుకున్నారు. ఆ ప్రాంతం మున్సియారీకి 84 కి.మీ దూరంలో ఉంది. వీరికోసం ఆర్మీ ఒక బృందాన్ని రంగంలోకి దింపింది. ప్రతికూల పరిస్థితులను లెక్కచేయకుండా వారికోసం అన్వేషించింది. చివరకు తప్పిపోయిన మూడోరోజుకు వారు ఆర్మీ బృందం కంటపడ్డారు. గుహ నుంచి వారిని బయటకు తీసుకువచ్చి, ఆసుపత్రిలో చేర్పించారు. అనిల్, దేవేంద్ర ఇద్దరు సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. నాలుగు అడుగులమేర పేరుకుపోయిన మంచులో వెళ్లి వారిని రక్షించిన బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆపరేషన్ అనిల్‌ను కాపాడిన విషయం తెలుసుకున్న అతడి కుటుంబం ఊపిరిపీల్చుకుంది. త్వరలో అతడు ఇంటికివస్తాడని సోదరుడు గాంధీ కుమార్ వెల్లడించారు.

# టెలికాం కంపెనీలకు సుప్రీంకోర్టులో చుక్కెదురు



తమ అడ్జెస్టెడ్ గ్రాస్ రెవెన్యూ (ఏజీఆర్) బకాయిలపై సుప్రీం నిర్ణయాన్ని పునర్విచారించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించింది. వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ ఇతర కంపెనీలు 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై గతేడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై ఓపెన్ కోర్టులో నిర్ణయం ప్రకటించాలని కోరాయి.

టెలికామ్ డిపార్ట్ మెంట్ (డీవోటీ) ఏజీఆర్ బకాయిల గణనలో భారీ తప్పిదం చోటుచేసుకొందని కంపెనీలు వాదిస్తున్నాయి. తమ పిటిషన్ ను ఓపెన్ కోర్టులో విచారించాలని ఎయిర్టెల్, ఒడాఫోన్ గతేడాది కోర్టును కోరిన విషయం తెలిసిందే. ఈ ఏజీఆర్ ఛార్జీలు ప్రభుత్వం-కంపెనీలు ఆదాయం పంచుకొనే విధానంలో ఉన్నాయని పేర్కొన్నాయి. దీనికిందే లైసెన్సింగ్ ఫీజులు, స్పెక్ట్రమ్ వినియోగ ఫీజులు చెల్లిస్తాయని వెల్లడించాయి. కానీ, డీవోటీ మాత్రం ఏజీఆర్ శాతాలుగా గణించాయని చెబుతున్నాయి. 2005 నుంచి ఏజీఆర్ అనేది ఇబ్బందికర అంశంగానే ఉన్నట్లు కంపెనీలు చెబుతున్నాయి.

తాజాగా దాఖలైన క్యూరేటివ్ పిటిషన్ సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ కుమార్, జస్టిస్ బీఆర్ గవయ్లతో కూడిన ధర్మాసనం వద్ద క్యూరేటివ్ పిటిషన్ లిస్టైంది. కానీ, దీనిని నేడు న్యాయస్థానం తిరస్కరించింది. సాధారణంగా ఇటువంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్‌లో పరిశీలించి విచారణకు అర్హమైనవో, కాదో నిర్ణయిస్తారు. ప్రత్యేకమైన అభ్యర్థనలు ఉంటే ఓపెన్ కోర్టు విచారణను అనుమతిస్తారని న్యాయ నిపుణులు చెబుతున్నారు. తాజాగా న్యాయస్థానం నిర్ణయం వెలువడటంతో వొడాఫోన్ ఐడియా షేర్లు 10శాతం కుంగాయి.

# మస్క్‌ను ప్రశంసించిన ఆనంద్ మహీంద్రా



పుట్టుకతోనే అంధులైన వారికి చూపును ప్రసాదించేందుకు.. టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన బ్రెయిన్-చిప్ కంపెనీ న్యూరాలింక్ సిద్ధమైంది. ఒకవేళ ఈ ప్రయోగాలు ఫలవంతమైతే.. బ్లైండ్‌సైట్ పరికరంతో అంధులైన చిన్నారులు ఈ లోకాన్ని చూసే అవకాశం ఉంటుంది. ఈ అరుదైన ప్రయోగానికి మస్క్ శ్రీకారం చుట్టడంపై ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా స్పందించారు. ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు.

"ఒకవేళ ఈ పరికరం అంచనాలకు అనుగుణంగా ఉన్నట్లయితే.. మానవాళికి మీరు అందించే (టెస్లా లేదా స్పేస్‌ఎక్స్ కంటే) అత్యంత శక్తివంతమైన, గొప్ప బహుమతి ఇదే అవుతుంది" అంటూ మస్క్‌ను అభినందిస్తూ మహీంద్రా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్టు నెట్టింట వైరల్ గా మారింది. కాగా.. పుట్టుకతో అంధులైన వారికి కంటి చూపును ప్రసాదించేందుకు అరుదైన ప్రయోగానికి న్యూరాలింక్ సన్నద్ధం అవుతోంది.

బ్లైండ్‌సైట్ పరికరానికి ఈ బ్రెయిన్ చిప్ స్టార్టప్ కంపెనీ రూపకల్పన చేయనుంది. ఈ విషయాన్ని మస్క్ 'ఎక్స్'లో వెల్లడించారు. ఈ పరికరం అమరిక కోసం న్యూరాలింక్ యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతి కూడా పొందింది. అయితే.. ఈ ప్రయోగం ద్వారా అంధులు రెండు కళ్లతో చూసే అవకాశం లేకపోయినా ఆప్టిక్ నరానికి అనుసంధానం చేసిన బ్లైండ్ సైట్ డివైజ్ ద్వారా ప్రపంచాన్ని చూసేందుకు వీలవుతుందని మస్క్ తెలిపారు. చూపు లేకుండా పుట్టిన వారికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

కొంతకాలానికి సహజమైన కంటిచూపు కంటే మెరుగైన సామర్థ్యం వస్తుందని.. ఎంతో ప్రభావవంతమైన అతినీలలోహిత కిరణాలను కూడా దీనిద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడగలుగుతారని వెల్లడించారు. ఒకవేళ ఈ ప్రయోగం ఫలిస్తే మాత్రం ఎంతో మంది జీవితాల్లో న్యూరాలింక్ వెలుగులు నింపుతుంది. దీనిపై తాజాగా స్పందించిన ఆనంద్ మహీంద్రా మస్క్‌ను అభినందించారు.

# నేటి నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలు




వివిధ కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లోని ఉద్యోగాల భర్తీకి ఏటా యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ మెయిన్స్ (సీఎస్ఈ) 2024 పరీక్షలు రేపట్నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది దేశవ్యాప్తంగా యూపీఎస్సీ జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించినా.. ఫలితాలు జులై 1న విడుదలయ్యాయి. షెడ్యూల్ ప్రకారం మెయిన్స్ పరీక్షలు సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో జరుగనున్నాయి. ఆయా తేదీల్లో రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తారు. ఒక్కో సెషన్ పరీక్ష మూడు గంటల పాటు జరుగుతుంది.

మెయిన్స్ పరీక్షలు మొత్తం ఐదు రోజుల పాటు కొనసాగుతాయి. దేశవ్యాప్తంగా 24 పట్టణాల్లో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. హైదరాబాద్లో మెయిన్స్ పరీక్షల కోసం 6 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో 708 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించబోమని అధికారులు సూచించారు. మెయిన్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులను ఇంటర్వ్యూకి పిలుస్తారు. మెయిన్స్, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా సర్వీసులను కేటాయిస్తారు. దేశ వ్యాప్తంగా ప్రతీయేట లక్షలాది మంది యువత సివిల్ సర్వీసెస్‌లో ఎంపికయ్యేందుకు పోటీ పడుతుంటారు.

